RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్

సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్ ఎడిటర్: బాదావత్ బాలాజి సంపుటి :04 సంచిక :176 బుధవారం 23 సెప్టెంబర్ 2026 పేజీలు -8 వెల రూ 5-00

## 58 గ్రామపంచాయతీలకు రూ.33.62 కోట్లు విడుదల...

మంత్రి సీతక్క



**హైదరాబాద్:** తెలంగాణ కోర్టు కేసులు, ఇతర కారణాల వల్ల ఎన్నికలు జరగని 58 గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 33.62 కోట్లు విడుదల చేసిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఎన్నికలు జరగలేదన్న కారణంతో కేంద్ర ఆర్థిక సంఘం నుండి నిధులు అందకపోయినా, గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా నిధులు సమకూర్చినట్లు విలేకరుల సమావేశంలో చెప్పారు. ప్రతి పంచాయతీని మాడల్ పంచాయతీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.




## తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన..

- పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక
- బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం
- తెలంగాణలో రెండ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- తీవ్ర వాయుగుండంగా మారనున్నట్లు అంచనా



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మంగళ, బుధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయని పేర్కొంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు, మరో 20 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, - మిగతా5లో

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై ఉన్నతస్థాయి సమావేశం

### హాజరయిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్:** సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం **SC/ST (Prevention of Atrocities) Act,** 1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం. జరిగింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళి నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సివి ఆనంద్, ఎస్సీ ఎస్టీ కమిషన్స్ చైర్మన్లు, సభ్యులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన చట్టం అమలుపై స్టేట్ లెవల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత



ముఖ్యమంత్రి అధ్యక్షతన స్టేట్ లెవల్ హైపవర్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు, విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న సహాయం, పునరావాసంపై సమీక్షలో చర్చ జరిగింది. చట్టంపై అవగాహన కార్యక్రమాలు, కేసుల విచారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులు, మొబైల్ కోర్టుల పనితీరుపై చర్చ జరిగింది.



## అమెరికాకు ఇరాన్ కీలక ఆఫర్..

- దిగొచ్చిన చమురు ధరలు
- హర్మూజ్ జలసంధి తెరవడానికి సిద్ధమన్న ఇరాన్
- అమెరికా సైనిక ఒత్తిడి తగ్గించాలని షరతు
- పోర్టుల దిగ్బంధనం ఎత్తివేయాలని డిమాండ్
- మధ్యవర్తుల ద్వారా అమెరికాకు ప్రతిపాదన
- చమురు ధరలు 99 డాలర్ల దిగువకు పతనం

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ ఇరాన్ కీలక ప్రతిపాదన చేసింది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, దిగ్బంధనాన్ని ఎత్తివేస్తే ఏడు రోజుల్లో హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధమని తెలిపింది. ఈ విషయాన్ని ఓ సీనియర్ ఇరాన్ అధికారి వెల్లడించినట్లు రాయిటర్స్ తెలిపింది. మధ్యవర్తుల ద్వారా ఈ ప్రతిపాదనను అమెరికాకు చేరవేసినట్లు సమాచారం. అమెరికాతో - మిగతా5లో

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే ఆదిలాబాద్ రిమ్స్ ప్రమాదం

: కేటీఆర్..



**ఆదిలాబాద్ జిల్లా:** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు చిన్నారులు మృతిచెందడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. ఈ ప్రమాదంలో మరో 23 మంది చిన్నారులు గాయపడ్డారని, వారికి వెంటనే మెరుగైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర వైఫల్యం వల్లే ఇంత పెద్ద ప్రమాదం జరిగిందని మండిపడ్డారు. అభంశు భం తెలియని పిల్లలు అన్యాయంగా బలైపోయారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ వైద్య రంగాన్ని రేవంత్ రెడ్డి పూర్తిగా విధ్వంసం చేశారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఈ సంఘటనకు ఆయనే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రిమ్స్ ఆస్పత్రిలో నెలకొన్న దుస్థితులపై అనేకసార్లు జిల్లా స్థాయి బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారని తెలిపారు. అయినా మొద్దు నిద్ర వీడని రేవంత్ సర్కార్లో కనీస చలనం కనిపించలేదన్నారు. అత్యంత పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన పిల్లల వార్డులో ప్రభుత్వ పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని ఆరోపించారు. కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని కేటీఆర్ ఆగ్రహించారు. ఆదిలాబాద్ రిమ్స్తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను వెంటనే నిపుణులతో తనిఖీ చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రేవంత్ సర్కార్ చేతకానితనం వల్ల పిల్లలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రతి కుటుంబానికీ రూ. 25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున కేటీఆర్ డిమాండ్ చేశారు.

## 12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల..

**ఢిల్లీ:** రాజ్యసభలో ఖాళీ కానున్న 12 స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇందులో ఉత్తరప్రదేశ్లో 10, ఉత్తరాఖండ్లో ఒక రాజ్యసభ స్థానానికి ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్లో ఖాళీ అయిన మరో స్థానానికి ఉపఎన్నిక నిర్వహించనున్నారు. పశ్చిమ బెంగాల్లోని రాజ్యసభ స్థానం రుక్మిణి మల్లిక్ రాజీనామాతో 2026 జులై 16న ఖాళీ అయింది. ఈ స్థానానికీ ఇదే షెడ్యూల్ ప్రకారం ఉపఎన్నిక జరగనుంది.

**ఎన్నికల షెడ్యూల్ ఇదే..**

ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ను సెప్టెంబర్ 29న విడుదల చేయనున్నారు. నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 6 చివరి తేదీగా ఈసీ నిర్ణయించింది. అక్టోబర్ 7న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 9 వరకు గడువు ఇచ్చారు. అక్టోబర్ 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియను అక్టోబర్ 19లోపు పూర్తి చేయాలని ఈసీ నిర్ణయించింది.

**బ్యాలెట్పై ప్రత్యేక నిబంధన..**

రాజ్యసభ ఎన్నికల్లో బ్యాలెట్పై ప్రాధాన్యం గుర్తులను నమోదు చేసేందుకు రిటర్నింగ్ అధికారి అందించే నిర్దిష్ట వైలెట్ రంగు స్కెచ్ పెన్ను మాత్రమే ఉపయోగించాలని ఈసీ స్పష్టం చేసింది. ఇతర పెన్నులతో గుర్తులు వేయకూడదని పేర్కొంది. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా పరిశీలకులను నియమించి, మొత్తం - మిగతా5లో

## తండా బిడ్డ ఉస్మానియా గవాక్షంలో - గుడిసె నుంచి పీహెచ్‌డీ వరకు గిరిజన మహిళ అసాధారణ ప్రస్థానం

- మరుగునపడ్డ చరిత్రకు వెలుగు - సాయుధ పోరాటంలో గిరిజన మహిళల పాత్రపై పరిశోధన
- పేదరికాన్ని జయించి పట్టుదలతో డాక్టరేట్ - దేవరుప్పల మండలంలో తొలి గిరిజన మహిళగా రికార్డు







**హనుమకొండ, సెప్టెంబర్ 10:** గిరిజన తండా నుంచి వచ్చిన ఒక సాధారణ బాలిక, పేదరికం, సమాజపు కట్టుబాట్లను అధిగమించి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ సాధించి చరిత్ర సృష్టించింది. జనగామ జిల్లా కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లె రామన్నగూడెం తండాకు చెందిన కునుసోతు మంజుల ఈ ఘనత సాధించిన గిరిజన బిడ్డ. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగం నుంచి "తెలంగాణ సాయుధ పోరాటం (1946-1951)లో గిరిజన మహిళల పాత్ర" అనే అంశంపై ఆమె పీహెచ్‌డీ పూర్తి చేశారు.

**గుడిసెలో పుట్టిన కల**

మంజుల బాల్యం ఒక చిన్న గుడిసెలో గడిచింది. తండ్రి యాకుబ్ రోజువారీ కూలీ, తల్లి బుజ్జి కుటుంబాన్ని నిలబెట్టే ధైర్యం. పాఠశాలకు వెళ్లే రోజుల్లోనే ఆమె వయసుకు మించిన బాధ్యతలు - నీళ్లు మోయడం, ఇంటి పనులు, తమ్ముళ్లు-చెల్లెళ్లను చూసుకోవడం. డబ్బుల్లేక పుస్తకాలు కొనలేకపోయిన రోజులు ఎన్నో. అప్పుగా తెచ్చుకున్న పుస్తకాలు, పాత నోట్స్, చిరిగిన కాగితాలే ఆమె చదువుకు ఆధారం. "అమ్మాయికి ఇంత చదువు ఎందుకు?" అనే ప్రశ్నలను మౌనంగా భరిస్తూనే ముందుకు సాగారు.

**వివాహం తర్వాత మరో పోరాటం**

వివాహానంతరం చాలా మందికి కలలు ముగిసిపోతాయి. కానీ మంజులకు భర్త బానోత్ భాస్కర్, భార్య మంజుల కు అండగా నిలిచారు. "నీ చదువు ఆగకూడదు" అన్న భర్త మాట ఆమెకు కవచంగా మారింది. రాత్రి నిశ్శబ్దంలో చిన్న దీపం వెలుగులో ఆమె చదువు కొనసాగించారు.



**మరుగునపడ్డ వీరనారిల కోసం అన్వేషణ**

తెలంగాణ సాయుధ పోరాటంలో గిరిజన మహిళల త్యాగాలు చరిత్ర పుటల్లో ఎందుకు లేవనే ప్రశ్నే ఆమెను పరిశోధన వైపు నడిపించింది. మారుమూల గ్రామాలు తిరిగి, ఆనాటి పోరాటాన్ని చూసిన వృద్ధుల జ్ఞాపకాలను, పాత గెజిట్లు, ప్రభుత్వ రికార్డులను సేకరించారు. ప్రయాణ ఖర్చులు, ఆరోగ్య సమస్యలు ఎదురైనా వెనుకడుగు వేయలేదు. ఈ పరిశోధనకు రిటైర్డ్ ప్రొఫెసర్ అడపా సత్యనారాయణ మార్గదర్శకత్వం వహించారు. డాక్టరేట్ సాధించిన రోజు తల్లిదండ్రుల కళ్లలో ఆనందం మాటల్లో చెప్పలేనిది. దేవరుప్పుల మండల పరిధిలో డాక్టరేట్ సాధించిన తొలి గిరిజన మహిళగా మంజుల రికార్డు సృష్టించారు. "నా ప్రయాణం ముగింపు కాదు, ఇది మొదలు. పట్టుదలతో చదివితే సాధ్యం కానిది ఏదీ లేదు" అని డా. మంజుల తెలిపారు.

# సంపాదకీయం

## ఇమేజ్ దిగజార్చుకుంటున్న రాహుల్...

ఇండియా కూటమి పార్టీల నుంచే పూర్తిస్థాయిలో ప్రధానమంత్రి అభ్యర్థిగా ఆమోదం పొందలేక తంటాలు పడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తన చేష్టల ద్వారా ఇమేజ్‌ను మరింత దిగజార్చుకుంటున్నారు. మధ్యప్రదేశ్‌లో ఛాత్రోంకి గూంజ్ పేరుతో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు తావిచ్చింది. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్లోని ఇండోర్‌లో నిర్వహించిన ఛాత్రోన్ కీ గూంజ్ యువజన సదస్సులో పాల్గొనడం రాజకీయంగా తీవ్ర దుమారానికి దారితీసింది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీతో పాటు పాల్గొన్న స్టాండప్ కమెడియన్ పుల్కిత్ మాని , ప్రధాని నరేంద్ర మోదీ విదేశాంగ విధానాలు, ఆయన మాట్లాడే శైలిని అనుకరిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యంగ్య ప్రదర్శనలో ప్రధాని మోదీ దివంగత తల్లిని ఉద్దేశించి చేసిన కొన్ని వ్యాఖ్యల పట్ల రాహుల్ గాంధీ స్టేజ్‌పైనే బిగ్గరగా నవ్వుతూ కనిపించడం వివాదానికి అసలు కారణమైంది. ఈ ఘటనపై భారతీయ జనతా పార్టీ తీవ్రస్థాయిలో మండిపడింది. రాజకీయాల్లోకి తల్లులను లాగడం, వయోవృద్ధులైన మహిళలను కించపరిచేలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ దిగజారిన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని బీజేపీ నేతలు విమర్శించారు. కేంద్రమంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పందిస్తూ.. ప్రధాని మోదీ తల్లిపై పరోక్షంగా జోకులు పేలుస్తుంటే రాహుల్ గాంధీ బాధ్యతారహితంగా నవ్వడం ఆయన నైతిక దివాలాకోరుతనానికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు ప్రధాని మోదీ వృద్ధులను గౌరవిస్తూ సంప్రదాయాలను పాటిస్తుంటే, మరోవైపు రాహుల్ గాంధీ మాత్రం అటువంటి అగౌరవాన్ని ప్రోత్సహిస్తున్నారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో కుటుంబ రాజకీయాలు, వ్యక్తిగత దూషణలు సాధారణమైపోతున్నాయనే విమర్శల మధ్య, ఈ ఉదంతం మరోసారి అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధాన్ని తారాస్థాయికి చేర్చింది. రాజకీయ విమర్శలు సిద్ధాంతపరంగా ఉండాలి కానీ, ఒక వ్యక్తి కుటుంబ సభ్యులను, ముఖ్యంగా దివంగత తల్లులను లక్ష్యంగా చేసుకుని అగౌరవపరచడం భారతీయ సంస్కృతికి విరుద్ధమని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ తరహా ధోరణి ప్రజాస్వామ్య విలువలను దిగజార్చేలా ఉందని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం క్షమాపణ చెప్పాలని సోషల్ మీడియాలో డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి ఓ స్టాండప్ కమెడియన్‌తో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోదీని, చనిపోయిన ఆయన మాతృమూర్తిని అలాగే వృద్ధులను కించపరిచేలా ఒక వివాదాస్పద స్కిట్‌ను ఆయన ప్రోత్సహించడం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. మిలియన్ల మంది ఈ వీడియోను వీక్షించారు. అది గొప్పగాకాంగ్రెస్ చెప్పుకుంటోంది. కానీ ఒక ప్రధానమంత్రి పదవిని ఆశిస్తున్న జాతీయ స్థాయి నాయకుడు ఈ స్థాయికి దిగజారి ప్రవర్తించడం మాత్రం ప్రజల మనసుల్లో ముద్రపడిపోతుంది. కాంగ్రెస్ శ్రేణులు దీన్ని ఏదో మాస్ అప్పీల్‌గా భావించి రాహుల్ గాంధీని తెగ పొగిడేస్తున్నారు. కానీ, రాజకీయం కోణంలో ఇది పూర్తిగా నిస్సిగ్గుగా సాగే దిగజారుడు ప్రవర్తనే అవుతుంది. ప్రత్యర్థి పార్టీ విధానాలను, పరిపాలనను సైద్ధాంతికంగా లేదా ప్రజా సమస్యల ఆధారంగా ఎండగట్టాల్సింది పోయి, వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ విలువలను పూర్తిగా దిగజార్చడమే. కేవలం చప్పట్లు, ఈలల కోసం దేశ అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిని, కుటుంబ నేపథ్యాన్ని కించపరిచేలా వ్యవహరించడం రాహుల్ రాజకీయ పరిణతిలేమికి అద్దం పడుతోంది. ఈ చౌకబారు ప్రచారం స్వల్పకాలికంగా సోషల్ మీడియాలో హడావుడి చేసినప్పటికీ, దీర్ఘకాలంలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతిపక్షాలు చేసే ఇలాంటి వ్యక్తిగత విమర్శలను, దూషణలను భారతీయ జనతా పార్టీ రాజకీయంగా ఎంత సమర్థంగా తనకు అనుకూలంగా మలుచుకుంటుందో గతం అనేకసార్లు నిరూపించింది. తమ అగ్రనేతను, ఆయన కుటుంబాన్ని కించపరిచిన ప్రతి అంశాన్ని బీజేపీ నాయకులు అత్యంత చురుకుగా, వ్యూహాత్మకంగా ప్రజల్లోకి తీసుకెళ్లి భావోద్వేగాలను రగిలిస్తారు. సామాన్యులు, ముఖ్యంగా సంప్రదాయ విలువలకు కట్టుబడే ఓటర్లు ఇలాంటి అగౌరవకరమైన రాజకీయాలను అసహ్యించుకుంటారు. దీన్ని ఆయుధంగా మలచుకునేషావో, కమలనాథులు కాంగ్రెస్ పార్టీ నైతిక దిగజారుడుతనాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి రాజకీయంగా భారీ లబ్ది పొందుతారనడంలో ఏమాత్రం సందేహం లేదు. దేశ ప్రధాని పదవికి పోటీ పడుతున్న రాహుల్ గాంధీ బాధ్యతారహితమైన వైఖరి వల్ల ఆయన ఖాతాలో మరోసారి భారీగా మైనస్ మార్కులు పడినట్లయింది. సమస్యలపై పోరాడటం మానేసి, ఇలాంటి వ్యక్తిగత దాడులు, దిగజారుడు స్కిట్‌లను ఆశ్రయించడం వల్ల ఆయన నాయకత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకం మరింత సడలిపోతోంది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండాల్సిన వ్యక్తి పద్ధతి మార్చుకోకపోతే, భవిష్యత్తులోనూ కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి చర్యలే పెను శాపంగా మారుతాయని ఎన్నో సార్లు నిరూపితమయింది. కానీ పాఠాలు మాత్రం నేర్చుకోవడం లేదు.

## ఆ వర్గాలను దృష్టిలో పెట్టుకునే
# సంక్షేమ పథకాల అమలు

**: సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరమ్మను వారు ఇప్పటికీ మరిచిపోలేదన్నారు. ఈరోజు(మంగళవారం) సచివాలయంలో ౹ాజ, ౹ా అట్రాసిటీ నిరోధక చట్టం అమలుపై కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరా గాంధీది అని కొనియాడారు. ఆమె స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వం ఈ వర్గాల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం లబ్ధిదారులు దళితులే అని తెలిపారు. ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 3 కోట్ల 48 లక్షల మందికి తెలంగాణలో సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. సన్న బియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందించగలుగుతున్నామని తెలిపారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందన్నారు. బాధితులకు నష్టపరిహారాన్ని బడ్జెట్‌తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్‌లో విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. చదువొక్కటే జీవితాలను మారుస్తుందని.. అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించకపోతే సమస్య పరిష్కారం కాదన్నారు. 'పిల్లల్ని చదువు వైపు, క్రీడలవైపు ప్రోత్సహించండి. రాజకీయాలకు అతీతంగా ఈ వర్గాల అభివృద్ధి చేసుకుందాం. ఈ ప్రభుత్వం మీది.. మీకోసం పనిచేస్తుంది' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## యువ వికాసంపై
# చిగురిస్తున్న ఆశలు



**బెజ్జూరు(కుమరం భీం):** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' పథకానికి శ్రీకారం చుట్టింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా వారికి ఆర్థిక సాయం అందించాలనేది దీని ఉద్దేశం. ఇందులో భాగంగా గత ఏడాది మార్చి 14వ తేదీ వరకు 'మీసేవా' ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. ఆ తర్వాత నుంచి తదుపరి ప్రక్రియలో కదలిక కనిపించలేదు. జిల్లాకు 8,879 యూనిట్లు మంజూరు చేయాలనేది లక్ష్యం కాగా, జిల్లాలో 30,022 దరఖాస్తులొచ్చాయి. విచారణ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు.

**తొలి విడతగా..**

యువ వికాసం పథకం తొలి విడతగా నవంబరు 19 నుంచి లబ్ధి దారులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నట్లు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క తాజాగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని యువతలో ఆశలు చిగురింప జేస్తున్నాయి. వాస్తవా నికి గత ఏడాది జూన్ 2వ తేదీనే యూనిట్ల రుణ పత్రాలు అందిస్తారని భావించగా, అప్పట్లో దీనిపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు. అప్పటి నుంచి మంజూరు ప్రక్రియ వాయిదా పడుతూ వస్తోంది. అయితే గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధి దారులను ఎంపిక చేస్తారా? లేక మళ్లీ కొత్త దరఖాస్తులు స్వీకరిస్తారా? అన్నదానిపై ఎలాంటి స్పష్టత లేదు. అధికార వర్గాల సమాచారం మేరకు గతంలో దరఖాస్తులు చేసుకున్న వారికే ప్రాధాన్యత ఉంటుందని ఓ అధికారి 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు. లబ్ధి దారుల ఎంపిక బాధ్యత కలెక్టర్‌దే. గతంలో చేసిన దరఖాస్తులను పరిశీలిస్తారా అనేదానిపై పూర్తి స్థాయిలో స్పష్టత లేక నిరుద్యోగ యువతలో గందరగోళం నెలకొంది. మండల, మున్సిపల్, జిల్లాస్థాయి కమిటీల పరిశీలన ద్వారా తుది జాబితా కలెక్టర్‌కు అందజే స్తారని సమాచారం. ఈ సారి మాత్రం యువ వికాసం లబ్ధిదారులకు - మిగతా3లో

# డీజే దరువు.. గుండెల్లో బరువు

**వాంకిడి(మంచిర్యాల):** సందర్భం ఏదైనా... శబ్దాలమోత ఇప్పుడు ఫ్యాషన్‌గా మారింది. అందులో ప్రధానంగా డీజే బాక్సులు సర్వసాధారణమవుతున్నాయి. రాజకీయ, సామాజిక వర్గాల ప్రదర్శనలు దగ్గరి నుంచి మొదలుకుని వివాహ శుభకార్యాల బరాత్ (ఊరేగింపు), దైవ విగ్రహాల ప్రదర్శన వరకు ఎక్కడ చూసినా డీజే శబ్దాలు మోత మోగిపోతున్నాయి. మితిమీరిన శబ్దం గుండెలయ తప్పించే ప్రమాద ముంది. డీజే శబ్దాలతో వృద్ధులు, పిల్లలతో పాటు యువతా బలవుతున్నారు. హుషారు గా నృత్యం చేస్తున్న యువకులు ఉన్నట్లుండి కుప్పకూలుతున్నారు. అధిక శబ్దాలతో గర్భంలోని శిశువులపై కూడా దుష్ప్రభావం పడుతుందని వైద్యులు చెబుతున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ లేబర్ ఇండస్ట్రీ యాక్టు ప్రకారం పాటించాల్సిన నిబంధ నలు అమలుకు నోచుకోవడంలేదు.

**ప్రారంభం నుంచే..**

డీజే శబ్దం ప్రారంభం నుంచే 100 డిసెబుల్స్ ఉంటుంది. సాధారణంగా చెవి వినికిడి సామర్థ్యం కంటే అదనంగా 20 డెసిబుల్స్‌తోనే ప్రారంభం అవుతుంది. 130 డిసెబుల్స్‌కి మించి అంతకంటే ఎక్కువైతే వినికిడిని పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది. కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకంగా మారుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డీజే సౌండ్స్ గంటల కొద్ది వినడం వల్ల కొంత మందికి తాత్కాలి కంగా చెవుడు ప్రారంభమై కొన్ని రోజులకు సాధారణస్థితికి విని కిడి సమస్య వచ్చే అవకాశాలుంటాయి. 130 డిసెబు ల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని ఎక్కువ సమయం వింటే చెవిలో ఉండే చిన్న చిన్న హియరింగ్ సెల్స్ చని పోయి శాశ్వతంగా చెలి వినికిడి సామర్థ్యాన్ని కోల్పో వాల్సి వస్తుంది. ఒకేసారి చెవి సామర్థ్యానికి మించిన శబ్దం వింటే టసాస్టిక్ ట్రామా బారిన పడాల్సి వస్తుం ది. మొదడులో స్ట్రెస్ హార్మోన్స్ పెరిగి అకస్మాత్తుగా గుండెపోటు వచ్చే అవకాశాలుంటాయని వైద్యులు చెబుతున్నారు. శబ్దం తీవ్రత పెరుగుదల వల్ల



ఎండోసి లియల్ సెల్స్ దెబ్బతిని దీర్ఘకాలంలో గుండెపోటు సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. గుండె సంబం?ధి త సమస్యలున్న వారికి డీజే శబ్దం వల్ల గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**కేసులు నమోదు ఇలా...**

పోలీసుల అనుమతి తీసుకోకుండా డీజేలు ఉప యోగిస్తే కేసులు నమోదు చేస్తారు. న్యూసెన్స్ లేదా శబ్ద కాలుష్య కింద కేసులు నమోదు చేసి ఆయా వాహనాలతో పాటు డీజే కోసం ఉపయోగించిన అన్ని వస్తువులను సీజ్ చేస్తారు. తర్వాత బాధితులు కోర్టుకు వెళ్లి జరిమానా చెల్లించి తిరిగి వాహనం తీసుకోవాల్సి ఉంటుంది. అనుమతి తీసుకొని కూడా సమయపాలన పాటించకుండా డీజే వినియోగిస్తే కూడా కేసులు నమోదు చేస్తారు. కోర్టులో రూ. 500 నుంచి రూ. 1000 వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది.

**నిబంధనలు ఇలా..**

నిబంధల ప్రకారం 70 డిసిబుల్స్ సౌండ్ వరకే పరిమితి ఉంది. అంతకు మించితే చట్ట రీత్య నేరం. రాత్రి 10 నుంచి ఉదయం 6 మధ్య భారీశబ్దాలతో ఎలాంటి వేడుకలు, ఊరే గింపులు చేయకూడదు. ఆస్పత్రులు, పాఠశాలలు, కోర్టులను నిశబ్ద జోన్లుగా పరిగణిస్తారు. అధి కార యంత్రాంగం అమలుకు చర్యలు చేపడుతన్నప్పటికి ప్రజా ప్రతి నిధులు, రాజకీయ శ్రేణులు, వివిధ సంఘాల ఒత్తిడులతో ముందడుగు వేయడంలేదు. సాధారణంగా 70 డెసిబుల్స్ శబ్దాలను వినడానికి మానవుల చెరవులు సహకరిస్తాయి. 70–85 డెసిబుల్స్ వరకు శబ్దాన్ని ఏడు ననుంచి ఎనిమిది గంటలు, 90 డెసిబుల్స్ వరకు నాలుగు గంటల పాటువినవచ్చు. డీజే శబ్దం 200 డెసిబుల్స్ పైనే ఉంటుంది. ఇది అత్యంత ప్రమాదకరం. భారీ సౌండ్ ప్రకంపనలకు చెవుల్లో సున్నిత కణాలు దెబ్బతింటాయి. కర్ణభేరి దెబ్బతిని శాశ్వత వినికిడి లోపానికి దారి తీస్తుంది. గుండె జబ్బులు ఉన్న వారికి తీవ్ర ప్రభావం చూపుతుంది.

# ఆదిలాబాద్ రిమ్స్‌లో ఘోర విషాదం..

## అగ్నిప్రమాదంలో ఇద్దరు పసికందుల మృతి

ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో సోమవారం అర్ధరాత్రి ఘోర విషాదం చోటుచేసుకుంది. ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ)లో అగ్నిప్రమాదం జరగడంతో ఇద్దరు నవజాత శిశువులు మరణించారు. అప్రమత్తమైన సిబ్బంది వార్డులోని మరో 28 మంది చిన్నారులను సురక్షితంగా బయటకు తరలించడంతో పెను ప్రమాదం తప్పింది. సోమవారం రాత్రి సుమారు 11:50 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఎయిర్ కండిషనర్ (ఏసీ)లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు. కొద్దిసేపట్లోనే వార్డు మొత్తం దట్టమైన పొగ, అగ్నికీలలతో నిండిపోయింది. అయితే, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, దర్యాప్తు తర్వాతే స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ దురదృష్టకర ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై లోతుగా విచారణ జరుపుతున్నారు. ముఖ్యంగా ఎస్ఎన్‌సీయూలోని ఎలక్ట్రికల్ వ్యవస్థ, ఏసీ పరికరాలు, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు సరిగ్గా ఉన్నాయా? లేదా? అనే కోణంలో దర్యాప్తు సాగనుంది. ఈ మరణాలకు సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా కారణమా? అనే అంశాన్ని కూడా తేల్చనున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..

విచారణకు ఆదేశం రిమ్స్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు శిశువులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనలో ప్రభావితమైన మిగతా చిన్నారులందరికీ అత్యుత్తమ వైద్యం అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరిపి, సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో ఫైర్, ఎలక్ట్రికల్ భద్రతా చర్యలను పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మాజీ మంత్రి జోగు రామన్న ప్రమాదం జరిగిన రిమ్స్‌ను సందర్శించి విచారం వ్యక్తం చేశారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరోగ్య పరీక్షలు, టీకాల కార్యక్రమం

## విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన

**హనుమకొండ, సెప్టెంబర్ 22, అక్షర సవాల్:** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల బాయ్స్-1, హనుమకొండలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆర్‌బీఎస్‌కే స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యం, ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రతపై వైద్యులు అవగాహన కల్పించారు. ఆర్‌బీఎస్‌కే హనుమకొండ మెడికల్ ఆఫీసర్లు దుర్గాప్రసాద్, స్నేహ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థులకు ఆరోగ్యపరమైన సూచనలు అందించి, విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**విద్యార్థులకు టీడీ బూస్టర్ డోస్**

ఇదే పాఠశాలలో విద్యార్థులకు టీడీ బూస్టర్ డోస్ టీకా కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 16 సంవత్సరాల విద్యార్థులకు సెప్టెంబర్ 15న మొదటి



విడతగా, 10 సంవత్సరాల విద్యార్థులకు సెప్టెంబర్ 22న రెండో విడతగా టీకాలు అందించారు. ఈ సందర్భంగా యూపీహెచ్‌సీ పెద్దమ్మగడ్డ మెడికల్ ఆఫీసర్ విజయ, వైద్య సిబ్బంది విద్యార్థులకు ఆరోగ్యం, కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా



ఉండాలని, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రిన్సిపల్ పుల్లరి మురళి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొని వైద్య సిబ్బందికి సహకరించారు.

# యువత లక్ష్య సాధనతో పాటు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి

**వరంగల్, అక్షర సవాల్ :** కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఎల్.బి. కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల జాతీయ సేవా పథకం (చీూా) ప్రత్యేక శిబిరంలో మంగళవారం ముఖ్య అతిథిగా సోనబోయిన సతీష్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ విద్యార్థులు విద్యను కేవలం ఉద్యోగ సాధనకు మాత్రమే పరిమితం చేయకుండా వ్యక్తిత్వ వికాసం, జ్ఞానాభివృద్ధి, సమాజ సేవకు వినియోగించుకోవాలని సూచించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సమయపాలన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నిజాయితీ, నైతిక విలువలు అలవరచుకోవాలని అన్నారు. యువత తమలోని ప్రతిభను గుర్తించి సానుకూల ఆలోచనలతో ముందుకు సాగాలని, వైఫల్యాలను విజయానికి మెట్లుగా భావించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల వినియోగంలో సమయాన్ని వృథా చేయకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. చీూా ద్వారా విద్యార్థుల్లో సేవా భావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, దేశభక్తి వంటి విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. యువత బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎల్.బి. కళాశాల చీూా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రఘువేందర్ రెడ్డి, రాజేశ్వరరావు, శ్రీనివాస్, డాక్టర్ సుధాకర్, విజేందర్ తదితరులు సోనబోయిన సతీష్‌ను ఆత్మీయంగా సన్మానించారు. "యువత ఆలోచనల్లో సానుకూల మార్పు వచ్చినప్పుడే సమాజంలో ఆశించిన మార్పు సాధ్యమవుతుంది" అని ఈ సందర్భంగా సతీష్ పేర్కొన్నారు.

# చలో యాదగిరిగుట్టను విజయవంతం చేయాలి

## ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలి

**నెక్కొండ, సెప్టెంబర్ 22 అక్షర సవాల్:** ఈ నెల 27న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజినీకాంత్,వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు,ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గౌడగాని రాజీరు పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కొత్త సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో 'చలో యాదగిరిగుట్ట' కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను



విస్మరిస్తే గతంలో టీఆర్ఎస్‌కు ఎదురైన పరిస్థితులే కాంగ్రెస్‌కు ఎదురవుతాయని హెచ్చరించారు. ఈ నెల 27న ఆదివారం ఉదయం 11 గంటలకు యాదగిరిగుట్టలో జరిగే కార్యక్రమానికి ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఇదే సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమానికి సంబంధించిన హామీలను ప్రభుత్వం త్వరగా అమలు చేయాలని కోరారు. యాదగిరిగుట్టలో 27న ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహించనున్నట్లు ఇతర వార్తా నివేదిక కూడా పేర్కొంది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు వంటల మల్లక్క,చాడ అనిత,చాడ సరితారెడ్డి,ఉమాదేవి,బొమ్మెర భాగ్యలక్ష్మి,నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి దోనాల రవి,వరంగల్ జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి,మండల ఉపాధ్యక్షులు మాదాసి యాకయ్య,పరకాల భిక్షపతి,కోరుకొండ యాకయ్య,ముదుసు కొమ్మాల్లు,బానోతు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# యువత లక్ష్య సాధనతో పాటు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి

**వరంగల్, అక్షర సవాల్ :** కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఎల్.బి. కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో మంగళవారం ముఖ్య అతిథిగా సోనబోయిన సతీష్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యను కేవలం ఉద్యోగ సాధనకు మాత్రమే పరిమితం చేయకుండా వ్యక్తిత్వ వికాసం, జ్ఞానాభివృద్ధి, సమాజ సేవకు వినియోగించుకోవాలని సూచించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని,




సమయపాలన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నిజాయితీ, నైతిక విలువలు అలవరచుకోవాలని అన్నారు. యువత తమలోని ప్రతిభను గుర్తించి సానుకూల ఆలోచనలతో ముందుకు సాగాలని, వైఫల్యాలను విజయానికి మెట్లుగా భావించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల వినియోగంలో సమయాన్ని వృథా చేయకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవా భావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, దేశభక్తి వంటి విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. యువత బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎల్.బి. కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రఘువేందర్ రెడ్డి, రాజేశ్వరరావు, శ్రీనివాస్, డాక్టర్ సుధాకర్, విజేందర్ తదితరులు సోనబోయిన సతీష్‌ను ఆత్మీయంగా సన్మానించారు. "యువత ఆలోచనల్లో సానుకూల మార్పు వచ్చినప్పుడే సమాజంలో ఆశించిన మార్పు సాధ్యమవుతుంది" అని ఈ సందర్భంగా సతీష్ పేర్కొన్నారు.

# మంగలి తండాలో వైద్య శిబిరం...

## డెంగ్యూ,మలేరియా నివారణకు పరిసరాల పరిశుభ్రత పాటించాలి: డాక్టర్ రహేలా తన్వీర్

**నెక్కొండ,సెప్టెంబర్ 22 అక్షర సవాల్:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కస్నా తండా గ్రామపంచాయతీ పరిధిలోని మంగలి తండాలో వైద్య శిబిరం నిర్వహించారు. మంగలి తండాతో పాటు గాజ్య తండా,సూరిపల్లి



పరిసర ప్రాంతాల తండావాసులు శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రహేలా తన్వీర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మురుగునీటి కాలువలు,పాత కొబ్బరి బోండాలు,పాత టైర్లు,కూలర్లలో నిలిచిన నీటి కారణంగా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ,మలేరియా తదితర వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిబిరంలో 93 మంది వైద్య సేవలు పొందారు. రక్త నమూనాలను సేకరించి అవసరమైన పరీక్షలు నిర్వహించడంతో పాటు రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ అన్న మేరీ,ఏఎన్ఎం సరోజ,ఆశా కార్యకర్తలు లక్ష్మి,సునీత,ప్రేమలత,కవిత,స్రవంతితో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఎ

# లెంకాలపల్లిలో తీవ్ర విషాదం

నల్లబెల్లి మండలం లెంకాలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్ అకస్మిక మృతి పట్ల బీఆర్ఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు డాక్టర్ బానోత్ సారంగపాణి తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పార్టీకి ఆయన అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. **రవీందర్ మరణ వార్త** తెలియగానే తన స్వగ్రామము కస్తూరి పల్లె లెంకాలపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన భౌతికకాయానికి ఘన నివాళులు అర్పించారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు. ఈనెల 16వ తారీకు ఇటికాలపల్లి బ్రిడ్జ్ పై జరిగిన బైక్ ప్రమాదంలో లెంకలపల్లి గ్రామ సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి 17వ తారీఖున మరణించగా తన భర్త అయినా కస్తూరి రవీందర్ చికిత్స పొందుతూ 22వ తారీకు మంగళవారం రోజు ఉదయం మరణించారు ఈ విషాద సంఘటన నల్లబెల్లి మండల ప్రజలను శోకసముద్రంలో ముంచేసింది ఈ సంఘటన చాలా దురదృష్టకరమని బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు అని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి తన బాధ



వ్యక్తం చేశాడు కస్తూరి రవీంద్ర అంతక్రియలు మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకి మొదలైనప్పటికీ తన కడసారి చూపు కొరకు బంధుమిత్రులు బిఆర్ఎస్ శ్రేణులు గ్రామ మండల ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కన్నీటి వీడుకోలు పలికారు నేడు (మంగళవారం) మధ్యాహ్నం 3:00 గంటలకు కస్తూరి రవీందర్ అంతిమయాత్ర ప్రారంభం కానుంది. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన ఒక కార్యశీలుడైన నాయకుడిని కోల్పోవడం బీఆర్ఎస్ కుటుంబానికి తీరని లోటని డాక్టర్ బానోత్ సారంగా పాణి పేర్కొన్నారు. ఈ అంతిమయాత్రలో బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ



లెంకాలపల్లి సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి, రవీందర్ దంపతులు (ఫైల్ ఫోటో )

నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, రవీందర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయవలసిందిగా ఆయన కోరారు. భగవంతుడు రవీందర్ ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఈ కష్టకాలంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

**డాక్టర్ బానోత్ సారంగా పాణి,**
**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు,**
**నల్లబెల్లి మండలం.**

# కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## నెక్కొండ, చెన్నారావుపేట మండలాల్లో 90 మంది లబ్ధిదారులకు రూ.91 లక్షల విలువైన చెక్కులు

## మహిళల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నెక్కొండ, నవంబర్ 22 అక్షర సవాల్:** నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ,చెన్నారావుపేట మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. చెన్నారావుపేట మండలానికి 56,నెక్కొండ మండలానికి 34 చొప్పున మొత్తం 90 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 91 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ పథకాల ద్వారా అర్హులైన వధువులకు రూ. 1,00,116 చొప్పున ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మహిళల పేరుపై ఉచిత విద్యుత్,సబ్సిడీపై గ్యాస్,వడ్డీలేని రుణాలు వంటి కార్యక్రమాల ద్వారా



వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి,నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,పీఏసీఎస్ చైర్మన్లు చల్లా శ్రీపాల్‌రెడ్డి,ఆవుల శ్రీనివాస్,మాదటి శ్రీనివాస్,భూక్య గోపాల్‌నాయక్,మొగిలి వెంకట్‌రెడ్డి,నెక్కొండ తహసీల్దార్ రాజ్‌కుమార్,ఎంపీడీవో యాసం లావణ్య,పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి,పెండెం రామానంద్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్,కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్,వివిధ గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,ప్రజాప్రతినిధులు,అధికారులు,లబ్ధిదారులు,కాంగ్రెస్ నాయకులు,గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# హంటర్ హిల్స్ లో ఘనంగా గణపతి పూజలు







**- ముఖ్య అతిథిగా మాడిశెట్టి శ్యామ్**

**మహా అన్నదానం నిర్వహించిన.. బిఎస్ ఇన్ఫ్రా డెవలపర్స్..**

హనుమకొండ, సెప్టెంబర్ 21, అక్షర సవాల్ : 31వ డివిజన్ న్యూ శాయంపేట హంటర్ హిల్స్ కాలనీలో వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. కాలనీవాసులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలను జరుపుకుంటున్నారు. మంగళ వారం కాలనీ మహిళలు తీరొక్క ప్రసాదాలతో గణపతికి నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ యువజన నాయకులు రంజిత్ రెడ్డి ఆదేశానుసారం న్యూ శాయంపేట కు చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు మాడిశెట్టి శ్యామ్ హాజరై గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాడిశెట్టి శ్యామ్ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు ప్రజలలో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కాలనీవాసులు ఐక్యంగా ఇంత ఘనంగా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని, అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

**బీఎస్ ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో అన్నదానం**

గణపతి నవరాత్రుల చివరి రోజు సందర్భంగా బీఎస్ ఇన్ఫ్రా డెవలపర్స్ సీఈఓ నకిర్త బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి వందలాదిగా భక్తులు తరలివచ్చి పాల్గొన్నారు. భక్తులకు కమిటీ సభ్యులు అన్నప్రసాదాన్ని అందజేశారు. అనంతరం మహిళా భక్తులు ఆటపాటలతో సందడి చేశారు. భజనలు, కోలాటాలు, భక్తి గీతాలతో కాలనీ మార్మోగింది. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డి, లింగారెడ్డి, కర్ణాకర్, దిలీప్, హనుమంతు, బాలాజీ, రమేష్, శంకర్, సదానందం, శ్రీధర్, సాంబరాజు, అమిత్, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 31వ డివిజన్‌లో ఘనంగా గణపతి పూజా కార్యక్రమం




**- హాజరైన డీసీసీ కార్యవర్గ సభ్యులు మామిండ్ల సురేష్**

హనుమకొండ, సెప్టెంబర్ 21, అక్షర సవాల్ : 31వ డివిజన్ పరిధిలోని తూర్పువాడ వినాయక మండప కమిటీ ఆధ్వర్యంలో గణపతి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమిటీ ఆహ్వానం మేరకు డీసీసీ కార్యవర్గ సభ్యులు మామిండ్ల సురేష్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మామిండ్ల సురేష్ మాట్లాడుతూ, విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. వినాయకుని ఆశీస్సులతో 31వ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలలో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని, యువత ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక మండప కమిటీ సభ్యులు, కాలనీవాసులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండియా నుంచి భారత్




**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** దేశ రాజకీయాల్లో కొన్ని నాయకత్వాలు ఎన్నికల విజయాలతో గుర్తుండిపోతాయి. మరికొన్ని నాయకత్వాలు పాలనా విధానాల్లో, ప్రజల ఆలోచనా ధోరణిలో తీసుకొచ్చిన మార్పులతో చరిత్రలో నిలిచిపోతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే.. రెండో కోణం కూడా స్పష్టంగా కనిపిస్తుంది.ప్రధాని పదవి అంటే కేవలం ప్రభుత్వాన్ని నడపడం మాత్రమే కాదనే భావనను మోదీ తన పనితీరుతో ముందుకు తెచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాలు, దేశ పర్యటనలు, సమీక్షలు, అంతర్జాతీయ సమావేశాలు, ప్రజా కార్యక్రమాలు.. ఇలా నిరంతర కార్యకలాపాలతో ఆయన రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. వ్యక్తిగత ఆరోగ్యంపై పెద్దగా చర్చకు తావివ్వకుండా విధులకు ప్రాధాన్యం ఇవ్వడం ఆయన నాయకత్వ శైలిలో కనిపించే అంశం.మోదీ పాలనలో మరో ముఖ్యమైన అంశం.. సంప్రదాయ రాజకీయాలను అభివృద్ధి, సంక్షేమం, సామాజిక మార్పుతో అనుసంధానం చేయడం. స్వచ్ఛ భారత్, యోగా, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ సాంకేతికత, పేదల కోసం వివిధ సంక్షేమ కార్యక్రమాలు వంటి అంశాలను ప్రభుత్వ కార్యక్రమాలుగా మాత్రమే కాకుండా ప్రజా ఉద్యమాలుగా మలిచేందుకు ప్రయత్నించారు. ప్రజల భాగస్వామ్యంతోనే దేశ ప్రగతి సాధ్యమనే సందేశాన్ని పదేపదే ముందుకు తెచ్చారు.దేశ ప్రయోజనమే ముందన్న భావనను ప్రజల్లో బలపరచడం కూడా మోదీ రాజకీయ శైలిలోని ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. వ్యక్తి కంటే దేశం, రాజకీయాల కంటే జాతీయ ప్రయోజనం, హక్కులతో పాటు బాధ్యతలు అనే అంశాలను ఆయన ప్రసంగాల్లోనూ, కార్యక్రమాల్లోనూ ప్రస్తావిస్తూ వచ్చారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో కనిపించిన దేశభక్తి, జాతీయ పునర్నిర్మాణ స్ఫూర్తిని కొత్త తరానికి పరిచయం చేసే ప్రయత్నం కూడా ఇందులో భాగమే.'ఇండియా' నుంచి 'భారత్' వైపు సాగుతున్న చర్చ కూడా ఈ మారుతున్న ఆలోచనా ధోరణికి ఒక ప్రతీకగా మారింది. ఇది కేవలం పేరుకు సంబంధించిన మార్పు కాదు.. దేశపు సాంస్కృతిక మూలాలు, చారిత్రక వారసత్వం, భారతీయ జీవన విధానంపై పెరుగుతున్న దృష్టికి ప్రతిబింబంగా చూడవచ్చు. ఈ పరివర్తనలో మోదీ నాయకత్వం ఒక ముఖ్యమైన పాత్ర పోషించిందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

# నాకు ఎంజీఎం లోనే చికిత్స అందించండి, ప్రైవేటు ఆస్పత్రి వద్దు....

**: మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**వరంగల్, సెప్టెంబర్ 22,అక్షర సవాల్** ,: "నాకు ఎంజీఎం ఆసుపత్రిలోనే చికిత్స అందించండి, ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లవద్దు" అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ కనుసన్నల్లోనే పోలీసులు తనపై దాడి చేశారని, కుట్రపూరితంగా తనను అజరా హాస్పిటల్ కు తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు.

**అసలేం జరిగింది?**

ఎంజీఎం ఆసుపత్రిలో పైకప్పు కూలి పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులను పరామర్శించడానికి మాజీ ఎమ్మెల్యే దాస్యం




వినయ్ భాస్కర్ ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లారు. ఈ క్రమంలో మట్టేవాడ పోలీసులు ఆయనను అడ్డుకున్నారని సమాచారం. పోలీసులు ఆపే క్రమంలో తోపులాట జరిగి తనకు గాయాలయ్యాయని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.తనకు గాయాలైన వెంటనే ఎంజీఎం లోనే చికిత్స అందించాలని తాను ఎంత విన్నవించినా పోలీసులు వినలేదని, ఎంజీఎం హాస్పిటల్ లోకి రానీయకుండా బలవంతంగా ప్రైవేటు ఆసుపత్రి అయిన అజరా హాస్పిటల్ కు తరలించారని వినయ్ భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం అజరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దాస్యం వినయ్ భాస్కర్, తనను వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి తరలించి అక్కడే చికిత్స అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు పోలీసులతో చేయిస్తున్న కుట్ర అని ఆయన మండిపడ్డారు.

# 9వ తరగతిలో ప్రథమ ద్వితీయ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

**నల్లబెల్లి సెప్టెంబర్ 22 అక్షర సవాల్:** నల్లబెల్లి మండలంలోని రంగాపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పి యాకూబ్ రెడ్డి అధ్యక్షతన వహించగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరంలో 9వ తరగతి లో ప్రథమ ద్వితీయ మార్కులు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించి బహుమతులు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చీకటి ప్రకాష్ మాట్లాడుతూ విద్య అనే వేర్లు ఎంత చేదుగా ఉంటాయో దాని పళ్ళు అంత మధురంగా ఉంటాయి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని కన్న తల్లిదండ్రులకు గురువులకు చదువుకున్న గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఉపాధ్యాయులు అన్న మహేందర్ శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు



# ఖైరతాబాద్ నుంచి సాయికిరణ్ పోటీ...?

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:**తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఖైరతాబాద్ నియోజకవర్గం ఉపఎన్నిక వ్యవహారం కీలక చర్చనీయాంశంగా మారింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించిన దానం నాగేందర్.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్‌లో చేరారు. సికింద్రాబాద్ లోక్‌సభ నియోజక వర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. పార్టీ మారిన ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించాలని బీఆర్ఎస్ న్యాయ పోరాటం చేసింది. చివరకు ఆయనపై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేస్తూ తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇవాళ లేదంటే రేపు సుప్రీంకోర్టులో తీర్పు వచ్చే అవకాశం ఉంది. అయితే, హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు న్యాయనిపుణులు పేర్కొంటున్నారు. అదే జరిగితే ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యమైనట్లే. ఇప్పటికే బీఆర్ఎస్ అధిష్టానం ఖైరతాబాద్ నియోజకవర్గంపై దృష్టిసారించింది. ఉపఎన్నిక వస్తే బరిలో ఎవరిని నిలపాలనే అంశంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యనేతలతో చర్చించినట్లు సమాచారంఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో విజయం సాధించి అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ ఇవ్వాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఈ క్రమంలో



అభ్యర్థి ఎంపికపై ఆచితూచి అడుగులు వేయాలని గులాబీ పార్టీ అధిష్టానం డిసైడ్ అయింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌లో ఖైరతాబాద్ టికెట్ ఆశిస్తున్న నేతలు.. ఎవరి ప్రయత్నాల్లో వాళ్లు బిజీ అయిపోయారు. ప్రముఖంగా పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మన్నె గోవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు సాయికిరణ్ యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. అయితే, సాయికిరణ్ యాదవ్‌ను బరిలోకి దింపాలనే ఆలోచనలో బీఆర్ఎస్ అధిష్టానం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో అభ్యర్థి ఎంపికపై కేసీఆర్ పార్టీ ముఖ్యనేతలతో చర్చించినట్లు సమాచారం. ఈ క్రమంలో తసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు సాయి కిరణ్ కు టికెట్ ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తసాని శ్రీనివాస్ యాదవ్ కు ఫోన్ చేసి ఖైరతాబాద్ ఉప ఎన్నికలో సాయికిరణ్ ను పోటీకి పెట్టేందుకు సిద్ధం కావాలని కేసీఆర్ సూచించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. సాయికిరణ్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన తొలి లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. గత ఎన్నికల్లోనూ అదే పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయాలని భావించినప్పటికీ.. చివరి నిమిషంలో అధిష్టానం ఆ స్థానం నుంచి పద్మారావుగౌడ్ ను బరిలోకి దింపింది. అయితే, తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఖైరతాబాద్ నియోజకవర్గంలో గట్టి పట్టుంది. మంత్రిగా ఈ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనుల్లో తలసాని కీలకంగా వ్యవహరించడం కలిసి వస్తుందని బీఆర్ఎస్ అధిష్టానం భావిస్తోంది. దీనికితోడు తలసాని సామాజిక వర్గంకు చెందిన ఓటర్లతోపాటు ఇతర బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఈ నియోజకవర్గంలో ఎక్కువగా ఉండటంతోపాటు.. వీరిలో ఎక్కువశాతం తలసాని కుటుంబానికి సానుకూలంగా ఉండటంతో బీఆర్ఎస్ అధిష్టానం సాయికిరణ్‌ను బరిలోకి దింపేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

# నల్లేరు మీద నడక అవుతుందా... కొత్త అభ్యర్థా

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:**తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లారు దానం నాగేందర్. అయితే ఆయన మొదట సుప్రీంకోర్టుకు వెళ్లనని ఖైరతాబాద్ ఉపఎన్నికను నేరుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. కానీ ఓ చాయిస్ ఉన్నప్పుడు ఎందుకు వదులుకోవడం ఆయన పిటిషన్ వేశారు కానీ..సుప్రీంకోర్టులో ఊరట లభించడం కష్టమేనన్న అభిప్రాయంబలంగా ఉంది. చట్టపరంగా అనర్హత వేటు పడినప్పటికీ, తదుపరి జరిగే ఉపఎన్నికలో పోటీ చేయకుండా నిరోధించే నిబంధన ఏదీ లేదు కాబట్టి దానం నాగేందర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగడం దాదాపు ఖాయమైంది. ఈ పరిణామంతో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యం కాగా, ఇక్కడ రాజకీయ పరిస్థితులు పూర్తిగా దానం నాగేందర్ చుట్టూనే తిరుగుతున్నాయి. ఖైరతాబాద్ నియోజకవర్గ చరిత్రను పరిశీలిస్తే.. పార్టీల సిద్ధాంతాల కంటే దానం నాగేందర్ వ్యక్తిగత ప్రభావమే ఇక్కడ ఎక్కువ పనిచేస్తుందని స్పష్టమవుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఏవైనా సరే.. నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, డివిజన్ స్థాయి నేతలతో ఆయనకు దశాబ్దాలుగా ఉన్న ప్రత్యక్ష పరిచయాలు, బలమైన అనుచరగణమే ఆయన ప్రధాన బలం. ఖైరతాబాద్‌లో ప్రత్యేకంగా ఏ ప్రతిపక్ష పార్టీకీ బలమైన సంస్థాగత క్యాడర్ నిర్మాణం లేకపోవడంతో, దానం నెట్‌వర్కే ప్రధాన శక్తిగా నిలుస్తోంది. ఇక పార్టీల సమీకరణాల పరంగా చూస్తే,



అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఖైరతాబాద్‌తో సంప్రదాయబద్ధంగా పాత ఓటుబ్యాంకు ఉంది. దానం నాగేందర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీకి దిగినప్పుడు.. ఆయన వ్యక్తిగత ఇమేజ్, బస్తీల్లో ఉన్న పట్టుకు తోడు కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటుబ్యాంకు, శ్రేణులు ఏకమవుతాయి. దీనికి తోడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ యంత్రాంగం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల హోదా తోడవటం దానం నాగేందర్‌కు ఉపఎన్నికలో భారీ అడ్వాంటేజ్‌గా మారే అవకాశం ఉందనేది పొలిటికల్ ట్రెండ్స్ చెబుతున్నాయి. ఈ పరిస్థితి ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు అతిపెద్ద సవాలుగా మారింది. ఖైరతాబాద్‌లో స్థానికంగా దానం స్థాయి బలమైన, నియోజకవర్గమంతా తెలిసి ఉన్న ప్రత్యామ్నాయ నాయకుడు బీఆర్ఎస్‌కు లేకపోవడం పెద్ద లోటు. గతంలో దానంను నమ్ముకునే అక్కడ బీఆర్ఎస్ రాజకీయం నడిచింది. ఇప్పుడు ఆయననే ఎదుర్కొని నిలబడటానికి బలమైన లోకల్ క్యాడర్, సమర్థుడైన అభ్యర్థి దొరకడం గులాబీ పార్టీకి కత్తిమీద సాము లాంటిదే. ప్రభుత్వ బలం, దానం పర్సనల్ క్యాడర్‌ను తట్టుకుని పోరాడటం బీఆర్ఎస్‌కు అంత తేలికైన విషయం కాదుమరోవైపు భారతీయ జనతా పార్టీ పరిస్థితి కూడా ఇక్కడ ఏమంత ఆశాజనకంగా లేదు. గతంలో తెలుగుదేశం పార్టీ తో పొత్తు ఉన్న సమయంలో మాత్రమే బీజేపీ ఈ నియోజకవర్గంలో విజయం సాధించగలిగింది. ఆ తర్వాత ఒంటరిగా పోటీ చేసిన ప్రతిసారి డిపాజిట్ కోల్పోవడం లేదా నామమాత్రపు ఓట్లకే పరిమితమవ్వడం జరిగింది. నగర పరిధిలో ఉనికి ఉన్నప్పటికీ, ఖైరతాబాద్‌లోని స్థానిక బస్తీ ఓటర్లను ఆకట్టుకునే స్థాయి బలమైన కేడర్ గానీ, అభ్యర్థి గానీ బీజేపీకి కూడా పెద్దగా అందుబాటులో లేరు. ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యమైన వేళ, మిగిలిన ప్రతిపక్ష పార్టీల వద్ద గట్టి అభ్యర్థులు, బలమైన క్యాడర్ లేకపోవడం దానం నాగేందర్‌కు ప్లస్ పాయింట్‌గా మారుతోంది. చట్టపరమైన తీర్పు దానంకు ప్రతికూలంగా వచ్చినా, ప్రజాక్షేత్రంలో మాత్రం అధికార పార్టీ బలం, తన సొంత ఇమేజ్, స్థానిక బస్తీ ఓటర్ల మద్దతుతో ఆయన మరోసారి విజయం సాధించే అవకాశాలే మెండుగా ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# సింగిల్ విండో అనుమతులు కోసం యత్నాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ , నూతన హెచ్ఎండీఏ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్ అప్రూవల్స్ ప్రక్రియను మరింత సరళతరం చేయాలని రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ప్రముఖ అసోసియేషన్లు ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నాయి. ప్రస్తుతం వివిధ విభాగాల నుంచి ఎన్ఓసీలు పొందడంలో జరుగుతున్న జాప్యం, వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో అక్రమాలను అరికడుతూ, పూర్తి పారదర్శకతతో కూడిన సేవలు అందించేందుకు ఒక సమగ్ర సింగిల్ విండో వ్యవస్థను తక్షణమే అమల్లోకి తేవాలని డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న ఆన్‌లైన్ అనుమతుల విధానం కొన్ని వెసులుబాట్లు కల్పిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇంకా అనేక సాంకేతిక , అధికారిక ఇబ్బందులు వేధిస్తున్నట్లు డెవలపర్లు వాపోతున్నారు. ఫైళ్లు వివిధ శాఖల చుట్టూ తిరగడం వల్ల వడ్డీ భారం పెరిగి, చివరికి అది ఇళ్ల కొనుగోలుదారులపై అదనపు ఆర్థిక భారంగా మారుతోందని నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అన్ని రకాల క్లియరెన్స్‌లను ఒకే గొడుగు కిందకు తెచ్చే సరికొత్త సింగిల్ విండో విధానం అత్యవసరమని రియల్ ఎస్టేట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ ప్రతిపాదిత సింగిల్ విండో వ్యవస్థ ద్వారా దరఖాస్తు చేసుకున్న నిర్దిష్ట కాలపరిమితిలోగా అన్ని అనుమతులు మంజూరయ్యేలా నిబంధనలు రూపొందించాలని కోరుతున్నారు. ఫైర్ సేఫ్టీ, రెవెన్యూ, అటవీ, పర్యావరణం , స్థానిక పట్టణాభివృద్ధి సంస్థల నుంచి వేర్వేరుగా అనుమతులు తెచ్చుకునే నరకయాతన తప్పుతుందని, దీనివల్ల చిన్న , మధ్యతరగతి బిల్డర్లకు ఎంతో ఊరట లభిస్తుందని పేర్కొంటున్నారు. పారదర్శకత పెరిగితే ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు వినియోగదారులకు కూడా సరసమైన ధరల్లో గృహాలు లభించే అవకాశం ఉంటుందని వాదిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం, సంబంధిత పురపాలక శాఖ ఈ డిమాండ్లపై సానుకూలంగా స్పందించి, రియల్ ఎస్టేట్ రంగానికి మరింత ఊతమిచ్చేలా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్ వేగంగా మారుతున్న తరుణంలో, మౌలిక సదుపాయాల కల్పనలో , అనుమతుల జారీలో ఈ రకమైన ఆధునిక సంస్కరణలు ఎంతైనా అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వం కనుక సింగిల్ విండో విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తే, దేశవ్యాప్తంగా ఉన్న పెద్ద ఇన్వెస్టర్లు మరెన్నో ప్రాజెక్టులతో భాగ్యనగరం వైపు క్యూ కట్టే అవకాశం ఉంది.

# బొల్లారం ఆయుధాల చోరీ కేసు.. వెలుగులోకి సంచలన విషయాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ కేసులో నిందితుడు మల్లేష్‌ను విచారించిన పోలీసులు.. అతడి నుంచి పలు సంచలన విషయాలు రాబట్టారు. నాలుగు నెలల ముందే అతడు ఈ ఆయుధాల చోరీకి పథక రచన చేసినట్లు బొల్లారం పోలీసులు గుర్తించారు. ఆదివారం.. సెలవు దినం కాబట్టి ఆ రోజే ఆయుధాలను చోరీ చేయాలని అతడు ముందుగా ప్లాన్ వేశాడని తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం రోజు గార్డ్ ఇన్‌చార్జ్‌లు, ఆర్మీ అధికారుల కదలికలు తక్కువగా ఉంటాయని అతడు గుర్తించి.. ఈ నిర్ణయం తీసుకున్నాడని వివరించారు. దీంతో ఆ రోజే ఆయుధాల చోరీకి అతడు స్కెచ్ వేశాడని చెప్పారు. అలాగే చోరీ చేసిన ఆయుధాలను సంఘ విద్రోహశక్తులకు విక్రయించాలని మల్లేష్ భావించాడని పోలీసులు పేర్కొన్నారు. అందుకోసం ఆయుధాలు కొనుగోలు చేసే వ్యక్తుల కోసం సోషల్ మీడియాలో అతడు తీవ్రంగా వెతికినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. తద్వారా వచ్చిన నగదుతో తన ఆర్థిక నష్టాలను పూడ్చుకోవాలని మల్లేష్ నిర్ణయించాడని అన్నారు. మూడేళ్ల పాటు సర్వీస్ ఉన్నప్పటికీ.. విధుల నుంచి తొలగించడంతో ఆర్మీ అధికారులపై మల్లేష్ కక్ష పెంచుకున్నాడని తెలిపారు దీంతో మద్రాస్ బెటాలియన్ నుంచి ఆయుధాలు చోరీ చేయడం ద్వారా ఆ అధికారుల ప్రతిష్ఠ దెబ్బతీయాలని మల్లేష్ ఈ పథకం వేశాడని వివరించారు. దాదాపు 16 ఏళ్ల పాటు మద్రాస్ రెజిమెంట్‌లో మల్లేష్ విధులు నిర్వహించాడని పోలీసులు చెప్పారు. ఆ అనుభవంతోనే ఆయుధాలు చోరీ చేసినట్లు తమ దర్యాప్తులో గుర్తించామని పేర్కొన్నారు. ఇక ఆర్మీలో తన స్నేహితులు ఇన్‌చార్జ్ నాయక్ వినోద్, మ్యాగజైన్ ఇన్‌చార్జ్ బల్లి మధు, గార్డ్ ఇన్‌చార్జ్ హవాల్దార్ కేవీ రమణతోపాటు క్వార్టర్ గార్డ్ ఇన్‌చార్జ్ నిరేష్‌తో మల్లేష్ తరచూ ఫోన్ కాల్స్ మాట్లాడినట్లు గుర్తించామని పోలీసులు వివరించారు. ఆర్మీ స్నేహితులతో మాట్లాడి మద్రాస్ రెజిమెంట్‌లో సీసీటీవీ కెమెరాలు.. ఎప్పుడు ఆఫ్ చేస్తున్నారంటూ వారిని మల్లేష్ ఆరా తీసిన వారు వెల్లడించారు.

## 12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల..

- మొదటి పేజీ తరువాయి

ప్రక్రియను పర్యవేక్షించనున్నట్లు తెలిపింది.

**ముగియనున్న పలువురు నేతల పదవీకాలం..**

నవంబర్ 25తో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి సహా పలువురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. వీరిలో ఉత్తర ప్రదేశ్ నుంచి బీజేపీ నాయకులు అరుణ్ సింగ్, గీతా షాక్య, నీరజ్ శేఖర్, బ్రిజ్‌లాల్, బీఎల్ వర్మ, సీమా ద్వివేది, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్, బీఎస్పీకి చెందిన రామ్జీ గౌతమ్ ఉన్నారు.

## తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన..

- మొదటి పేజీ తరువాయి

ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం రానున్న 12 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

## అమెరికాకు ఇరాన్ కీలక ఆఫర్..

- మొదటి పేజీ తరువాయి

చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు ఈ ప్రతిపాదనతో సంకేతాలు ఇచ్చింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా న్యూయార్క్‌లో మధ్యవర్తి దేశాలతో ఈ అంశంపై చర్చించాలని టెహ్రాన్ భావిస్తోంది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య భేటీ ఉండబోదని ఇరాన్ అధికారి తెలిపారు. అయితే అమెరికా నిబద్ధత చూపితే ఒప్పందం దిశగా వెళ్లే అవకాశం ఉందన్నారు. హర్మూజ్ జలసంధికి సంబంధించిన సైనిక చర్యలను అమెరికా నిలిపివేయాలని ఇరాన్ కోరుతోంది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, ఇరాన్ పోర్టులపై ఆంక్షలు ఎత్తివేస్తే జలసంధిని తిరిగి తెరిచి చర్చలను కొనసాగిస్తామని టెహ్రాన్ చెబుతోంది. పోర్టులపై ఆంక్షలు ఇరాన్ ముడిచమురు ఎగుమతులు, సముద్ర రవాణాపై ప్రభావం చూపుతున్నాయి. చర్చలను పునరుద్ధరించేందుకు ఇరాన్ గతంలో ఏడు షరతులను కూడా వెల్లడించింది. హర్మూజ్ జలసంధి త్వరలో తెరుచుకునే అవకాశం ఉందన్న వార్తలతో అంతర్జాతీయ చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ చమురు ధర 99 డాలర్ల దిగువకు పడిపోయింది. బ్రెంట్ క్రూడ్ ధర సెషన్ గరిష్ఠ స్థాయి నుంచి 3.5 శాతానికి పైగా తగ్గగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ 2.25 శాతం పడిపోయింది. హర్మూజ్ ద్వారా ముడిచమురు సరఫరాలో అంతరాయాలపై ఆందోళనలు తగ్గడంతో ధరలు దిగివచ్చాయి.

## యువ వికాసంపై చిగురిస్తున్న ఆశలు

- మొదటి పేజీ తరువాయి

ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగానే ఉన్నట్లు తెలు స్తోంది. నవంబరు తొలి వారంలోనే ఈ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

**ఊరిస్తూ వస్తున్న ప్రభుత్వం..**

రాష్ట్రంలో అర్హులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం తొలి నుంచి ఈ పథకం అమలుపై ఊరిస్తూ రావడంతో దరఖా స్తుదారుల్లో ఆందోళన నెలకొనగా, ఎట్టకేలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పథకం అమలుపై స్పష్టత ఇవ్వడంతో నిరుద్యోగ యువతలో ఆశలు చిగురింపజేస్తున్నాయి. నవంబరు 19నుంచి తొలి విడతలో ఎంపిక చేసిన యువతకు సాయం అంది స్తామని ప్రకటించడంతో పథకం అమలులో కదలిక వచ్చినట్టేనని తెలుస్తోంది. 2025 జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా ముందుగా రూ.50వేల సాయం అందిం చాలని లక్ష్యం పెట్టుకోగా, పలు కారణాల దృష్ట్యా అమలు కాలేదు. మళ్లీ ఇన్నాళ్లకు రుణాలు ఇచ్చేం దుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో పథకం అమలుపై ఆశలు రేపుతున్నాయి.

## కరీంనగర్ టెండర్లలో 'సిండికేట్' కలకలం

**రూ.50 కోట్ల UIDF పనులపై రాజకీయ దుమారం**

- **సింగిల్ టెండర్లపై అనుమానాలెందుకు?**
- **అధికార--ప్రతిపక్షాల మౌనంపై ప్రశ్నలు**
- **టెండర్లు రద్దు చేసి సమగ్ర విచారణ జరపాలంటున్న వామపక్షాలు**
- **బండి సంజయ్ ఎలా స్పందిస్తారోనని నగరవాసుల ఎదురుచూపు**

**కరీంనగర్:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత ద్వితీయ శ్రేణి నగరాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా కరీంనగర్ ముందుకు సాగుతోంది. స్మార్ట్ సిటీ, ఖ×ణఖీ తదితర పథకాల కింద భారీగా నిధులు రావడంతో నగరంలో రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. అయితే కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించే ఈ పనుల టెండర్ ప్రక్రియపై తాజాగా ఆరోపణలు, అనుమానాలు తెరపైకి రావడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఖ×ణఖీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్లలో పోటీ పరిమితం కావడం, కొన్ని పనులకు సింగిల్ బిడ్లు రావడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పలు ఖ×ణఖీ పనులకు ఒక్కో బిడ్డర్ మాత్రమే పాల్గొన్నట్లు అందుబాటులో ఉన్న టెండర్ రికార్డులు చూపిస్తున్నాయి.

**రూ.50 కోట్ల పనులు.. సింగిల్ టెండర్లపై చర్చ**

ఖ×ణఖీ పథకం కింద కరీంనగర్ కార్పొరేషన్‌కు సంబంధించిన సుమారు రూ.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులపై నగరంలో చర్చ జరుగుతోంది. ఈ నిధులతో రోడ్లు, డ్రెయిన్లు, సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల పనులు చేపట్టనున్నారు. ఇటీవలే ఈ పథకం కింద రూ.50 కోట్లతో నగరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడించినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇంత పెద్ద మొత్తంలో ప్రజాధనం వెచ్చిస్తున్న సమయంలో ప్రతి పనికి తగినంత పోటీ ఉండేలా టెండర్ ప్రక్రియ జరిగిందా? సింగిల్ బిడ్లు ఎందుకు వచ్చాయి? కాంట్రాక్టర్ల మధ్య పోటీ ఎందుకు కనిపించలేదు? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కొన్ని ఖ×ణఖీ పనుల టెండర్ రికార్డుల్లో ఒక్క బిడ్డర్ మాత్రమే పాల్గొన్న సందర్భాలు కూడా నమోదయ్యాయి. ఉదాహరణకు కిసాన్‌నగర్‌లోని ఒక ఖ×ణఖీ పనికి ఒక బిడ్డర్ మాత్రమే పాల్గొన్నట్లు టెండర్ డేటా పేర్కొంటోంది.

## మాదాపూర్లో యువతి అనుమానాస్పద మృతి

**హైదరాబాద్:**మాదాపూర్ ఓయో హోటల్లో యువతి అనుమానాస్పద మృతి చెందింది. మృతురాలు విశాఖపట్నానికి చెందిన షారన్ నిఖిత టోప్నో (23). ప్రియుడు శ్రీనివాస రవితేజతో కలిసి హైదరాబాద్కు వచ్చి మాదాపూర్ సిద్ధిఖీ నగర్ రోడ్డు నంబర్–5లోని ఓయో హోటల్ రూమ్ నం.303లో నిన్న దిగింది. మంగళవారం యువతిని ఆమె ప్రియుడు శ్రీనివాస రవితేజ, హోటల్ సిబ్బంది కలిసి అత్యవసర చికిత్స నిమిత్తం కొండాపూర్ లోని ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆమెను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆసుపత్రి సిబ్బంది మాదాపూర్ పోలీసులకు ఫోన్ చేసి చెన్యపారు. పోలీసులు వెంటనే ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి.. మృతురాలి ముఖం, తలపై తీవ్రమైన గాయాలు, వాపులు ఉన్నట్లు గుర్తించారు.

# జూరాల కోసం బెంగళూరుకు తెలంగాణ మంత్రులు

**జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలపై కర్ణాటకతో చర్చలు**

**కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సమావేశం కానున్న మంత్రులు**

**ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి నీరు కోరనున్న తెలంగాణ**

**సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అనంతరం మంత్రుల పయనం**



జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని కోరేందుకు తెలంగాణ మంత్రుల బృందం మంగళవారం బెంగళూరుకు బయలుదేరనుంది. కృష్ణా బేసిన్‌లో నెలకొన్న నీటి కొరత నేపథ్యంలో, పొరుగు రాష్ట్రమైన కర్ణాటకతో చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ పర్యటనలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేల బృందం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో సమావేశం కానుంది. ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌ల నుంచి జూరాల ప్రాజెక్టుకు సాగునీటిని విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయనున్నారు. అంతకుముందు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. జూరాల ప్రాజెక్టు నీటి అవసరాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చల అనంతరం, కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు మంత్రుల బృందం నేడు సాయంత్రం బెంగళూరుకు పయనం కానుంది. ఇరు రాష్ట్రాల మధ్య జరిగే ఈ ద్వైపాక్షిక చర్చల ద్వారా జూరాల ఆయకట్టు రైతులకు తగిన ఊరట లభిస్తుందని తెలంగాణ ప్రభుత్వం ఆశిస్తోంది.

## నిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్ నివాసాలపై ఏసీబీ దాడులు



హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) డిప్యూటీ సూపరింటెండెంట్‌గా సేవలు అందిస్తున్న డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ నివాసాలు, కార్యాలయాలపై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు చేపట్టారు. భారీ స్థాయిలో ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే పక్కా సమాచారం, ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు ప్రారంభించాయి. ఎర్రగడ్డలోని 'కల్పతరువు అపార్ట్‌మెంట్స్'లోని ఆయన నివాసంతో పాటు, కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులకు చెందిన దాదాపు 13 ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిమ్స్ ఆసుపత్రిలో సుమారు 20 ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మీభాస్కర్, గత ఐదేళ్లుగా డిప్యూటీ సూపరింటెండెంట్ వంటి అత్యంత కీలకమైన బాధ్యతల్లో కొనసాగుతున్నారు. వైద్య పరికరాల కొనుగోళ్లు, పరిపాలనాపరమైన నిర్ణయాల్లో గతంలోనూ ఆయనపై పలు అవినీతి ఆరోపణలు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న ఈ సోదాల్లో భారీ ఎత్తున నగదు, బంగారు ఆభరణాలు, విలాసవంతమైన భవనాలు, స్థలాలు మరియు పలు వ్యాపారాల్లో పెట్టుబడులకు సంబంధించిన కీలకమైన డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకుంటున్నట్లు సమాచారం.

## ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ఘోర ప్రమాదంపై రేవంత్ దిగ్భ్రాంతి

**ఆసుపత్రిలో ఏసీ పేలి ఇద్దరు చిన్నారుల మృతి**

**అత్యంత బాధాకరమన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశం**



ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ వార్డులో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారాన్ని వ్యక్తం చేశారు. ఏసీలో చోటుచేసుకున్న షార్ట్ సర్క్యూట్ కారణంగా పేలుడు సంభవించి వార్డులో ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో చికిత్స పొందుతున్న ఇద్దరు పసికందులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరమని సీఎం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరణించిన చిన్నారుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటన తీవ్రత తెలిసిన వెంటనే ఉన్నతాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి... ప్రమాదంలో గాయపడిన, దట్టమైన పొగవల్ల ఊపిరాడక అస్వస్థతకు గురైన మిగిలిన పసికందులకు అత్యున్నత స్థాయి అత్యవసర వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర సాంకేతిక విచారణ జరిపి తక్షణ నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనూ ఇటువంటి అగ్నిప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించి భద్రతా చర్యలను తక్షణమే పటిష్టం చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

## 60 గణేష్ మండపాల విఘ్నేశ్వరున్ని దర్శించు కున్నమాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



**సిద్దిపేట:** ఏ శుభకార్యం ప్రారంభించినా ముందుగా విఘ్నేశ్వరుడిని పూజించడం మన సంస్కృతి, సంప్రదాయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. విఘ్నాలను తొలగించి కార్యసిద్ధిని ప్రసాదించే వినాయకుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా సిద్దిపేట పట్టణం లో 60 గణేష్ మండపాల లో కొలువైన విఘ్నేశ్వరున్ని దర్శించుకున్నారు కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడుతూ. యజ్ఞం, హోమం, వ్రతం, పూజతో పాటు ఏ శుభకార్యమైనా వినాయకుడిని పూజిస్తామన్నారు. దేవుడిని ఎంత ఆడంబరంగా పూజించామన్నది ముఖ్యం కాదు..ఎంత భక్తి, శ్రద్ధతో పూజించామన్నదే ముఖ్యమని. బంగారంతో పూజ చేసినా భక్తి లేకపోతే ప్రయోజనం లేదన్నారు. మట్టితో చేసిన వినాయకుడినైన మనస్ఫూర్తిగా పూజిస్తే భగవంతుడి ఆశీస్సులు లభిస్తాయి అని పేర్కొన్నారు. వినాయక ఉత్సవాల్లో మట్టి విగ్రహాలు, సహజ రంగుల వినియోగాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్, రసాయనాలు, హానికరమైన రంగుల వినియోగం వల్ల చెరువులు, నీటి వనరులు, భూగర్భ జలాలు కలుషితమై చివరకు ప్రజల ఆరోగ్యంపైనే ప్రభావం చూపుతాయని తెలిపారు.

# గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం కసరత్తు షురూ..

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** తెలంగాణ రాష్ట్రంలో మరో ఆసక్తికరమైన రాజకీయ పోరుకు రణభేరి మోగింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ మరియు వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల పదవీకాలం మార్చి 2027తో ముగియనుండటంతో, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారికంగా కొత్త ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను విడుదల చేశారు. ప్రస్తుత సభ్యులైన సురభి వాణిదేవి , తీన్మార్ మల్లన్న ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రెండు స్థానాల్లో ఎన్నికల కసరత్తు షురూ కావడంతో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, సీనియర్ పట్టభద్రుల పట్టున్న బీజేపీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన మైలురాయి.. సెప్టెంబర్ 28న విడుదల కానున్న పబ్లిక్ నోటీస్, ఫారం-18 ద్వారా ఓటర్ల నమోదు ప్రారంభం కావడం. గతంలో ఎంతమంది ఓటర్లు నమోదై ఉన్నప్పటికీ, గ్రాడ్యుయేట్ స్థానాల నిబంధనల ప్రకారం పాత ఓటర్ల జాబితా రద్దవుతుంది. ప్రతిసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందే. నవంబర్ 6 వరకు ఫారం-18 స్వీకరించి, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. అంటే, దాదాపు 7 లక్షల మందికి పైగా ఉండే అవకాశం ఉన్న పట్టభద్రుల ఓట్లలో.. ఎవరు ఎక్కువ మంది నిజమైన మద్దతుదారులను ఫారం-18 నింపి ఓటర్లుగా నమోదు చేయించగలుగుతారో, వారికే పోలింగ్ రోజు సగం విజయం



ఖాయమవుతుంది. ఈసారి పట్టభద్రుల సమరం చతుర్ముఖ పోటీని తలపిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నియామకాలు, జాబ్ క్యాలెండర్, డిఏ, పెన్షన్ అంశాలను ప్రధాన ప్రచారాస్త్రాలుగా మార్చుకుని నిరుద్యోగులు, ఉద్యోగుల ఓట్లను ఆకర్షించేందుకు ప్లాన్ చేస్తోంది. తమ బలాన్ని నిరూపించుకోవడానికి కాంగ్రెస్ యంత్రాంగం క్షేత్రస్థాయి వరకు ఫారం-18 దరఖాస్తులను చేరవేసి రికార్డు స్థాయిలో ఓటర్లను నమోదు చేయించే పనిలో పడింది. అటు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఇది అతిపెద్ద అగ్నిపరీక్ష. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల తర్వాత గ్రాడ్యుయేట్ వర్గాల్లో ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అమలులో జాప్యం వంటి అంశాలను లేవనెత్తి విద్యావంతులను తమ వైపు తిప్పుకోవాలని చూస్తోంది. గతంలో గెలిచిన మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ సీటును నిలబెట్టుకోవడంతో పాటు నల్గొండ-వరంగల్-ఖమ్మంలోనూ బలమైన పోటీ ఇచ్చేందుకు కేటీఆర్, హరీష్ రావులు ప్రత్యేకంగా టీమ్‌లను ఏర్పాటు చేసి ఓటర్ల నమోదు బాధ్యతలను స్థానిక నేతలకు అప్పగిస్తున్నారు. మరోవైపు హైదరాబాద్, రంగారెడ్డి మరియు నల్గొండ పట్టభద్రుల స్థానాల్లో బీజేపీకి సంప్రదాయంగా బలమైన ఓటు బ్యాంకు ఉంది. విద్యావంతులు, ఐటీ నిపుణులు, ఆర్ఎస్ఎస్ అనుబంధ వర్గాల్లో ఆ పార్టీకి మంచి పట్టు ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న మైలేజ్‌తో పాటు రాష్ట్ర సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూ అర్బన్ ప్రాంతాల్లో అత్యధికంగా ఆన్‌లైన్ ద్వారా ఓట్లను నమోదు చేయించే వ్యూహంతో బీజేపీ సమాయత్తమవుతోంది. దీనికి తోడు తీన్మార్ మల్లన్న, ఇతర స్వతంత్ర, యువజన సంఘాల నాయకులు కూడా బరిలోకి దిగుతుండటంతో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అత్యంత ఉత్కంఠభరితంగా మారనుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి 'అభ్యర్థి ఇమేజ్' ఎంత ముఖ్యమో.. 'ఓటర్ల నమోదు డిజైన్' అంతకంటే వెయ్యింతలు ముఖ్యం. డిగ్రీ సర్టిఫికేట్లు సేకరించి, గెజిటెడ్ అటెస్టేషన్ చేయించి, గడువులోగా ఫారం-18 అధికారులకు చేరేలా ఏ పార్టీ యంత్రాంగం నెట్‌వర్క్‌ను పక్కాగా నడుపుతుందో.. ఆ పార్టీయే మార్చి 2027 పట్టభద్రుల పోరులో విజేతగా నిలుస్తుంది.

# కవిత సమరశంఖం...

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో కవిత సమర శంఖం పూరించారు. ఆదివారం కొడంగల్ వేదికగా జరిగిన పాంచ జన్య సంకల్ప సభలో కవిత ఓపెన్ గా మాట్లాడారు. ఎటువంటి ఫిల్టర్లు లేకుండా తన అభిప్రాయాన్ని.. మొహమాటం లేకుండా చెప్పేశారు. నేను వాళ్ళు వదిలిన బాణం.. వీళ్ళు వదిన బాణం కాదు. అలాంటి తలకాయ లేని మాటలు మాట్లాడను. అలాంటి వారి కోసం నేను కొడంగల్ గడ్డమీద నుంచి చెబుతున్న. ఇప్పటికీ అధికారానికి.. విద్యకు దూరంగా ఉన్న మా బహుజనుల బాణాన్ని నేను. యువకుల యుద్ధ నినాదాన్ని నేను. వారికోసం మోడీతో కొట్లాడుతా. రేవంత్ రెడ్డితో కొట్లాడుతా. చివరికి కేసీఆర్ తో నైనా కొట్లాడుతా. తద్వారా తన మీద వస్తున్న విమర్శలకు ఈ స్థాయిలో కవిత సమాధానం చెప్పారు. అంతేకాదు తనమీద అవాకులు చవాకులు పేరుతున్న గులాబీ పార్టీ సోషల్ మీడియా.. ఆ పార్టీ అనుబంధ సోషల్ మీడియా గ్రూపులకు కవిత గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. వాస్తవానికి కవిత పాంచ జన్య సభలో గట్టిగా మాట్లాడారు. ఒక రకంగా దీనిని ఎన్నికల సభ లాగా ఆమె చాలెంజ్ గా తీసుకొని ప్రసంగించారు.. ప్రారంభం నుంచి చివరి దాకా బహుజనుల విషయాలను ప్రస్తావించారు. తన తండ్రి పరిపాలన కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో మార్పు రాలేదని. ముఖ్యంగా విద్య.. వైద్యం.. ఇతర వాటిల్లో వృద్ధి కనిపించలేదని కవిత క్లారిటీ ఇచ్చారు. విద్య.. వైద్యం వంటివి తమ ప్రథమ ప్రాధాన్యాలు అని కవిత క్లారిటీ ఇచ్చారు. అక్కడితోనే ఆగిపోలేదు.. ఇంకా చాలా విషయాలను కవిత ఈ సభలో చెప్పారు. తన తండ్రి పరిపాలన కాలంలో జరిగిన అవినీతిని.. అక్రమాలను.. తనను బయటికి పంపించిన విధానాన్ని ఆమె వివరించారు. ఇటీవల తన అత్తగారిల్లు అయిన నిజామాబాదులో పాంచ జన్య సభను నిర్వహించిన కవిత.. అక్కడ కన్నీళ్లు పెట్టుకున్నారు. సభలో మాట్లాడుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. కొడంగల్ లో మాత్రం ధైర్యంగా మాట్లాడారు. ప్రభుత్వం మీద ఆరోపణలు చేసిన ఆమె.. చివరికి తన తండ్రిని కూడా వదిలిపెట్టలేదు. అన్నిటికంటే ముఖ్యంగా గులాబీ పార్టీ సోషల్ మీడియాకు దిమ్మతిరిగిపోయేలాగా కవిత రిప్లై ఇచ్చింది. ఒక రకంగా దానిని స్లిప్పర్ షాట్ అని చెప్పవచ్చు. కొద్దిరోజులుగా గులాబీ పార్టీ సోషల్ మీడియా కవిత మీద వ్యక్తిగతంగా దాడి చేసే



స్థాయిలో విమర్శలు చేస్తోంది. ఆ విమర్శలకు కవిత ఏర్పాటుచేసిన సోషల్ మీడియా గ్రూపులలో కౌంటర్ ఇస్తున్నప్పటికీ.. గులాబీ పార్టీ సోషల్ మీడియా ఆగడం లేదు. అందువల్లే కొడంగల్ సభ నుంచి కవిత గట్టిగా రిప్లై ఇచ్చారు. మరి దీనికి గులాబీ పార్టీ సోషల్ మీడియా ఎలాంటి కౌంటర్ ఇస్తుందో చూడాలి.

# కేసీఆర్ భూముల వివాదం - చంద్రబాబు జపం



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా కేసీఆర్ భూములపై సమగ్ర విచారణ చేపడుతామని స్పష్టమైన ప్రకటన చేసిన తర్వాత, తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ భూముల వివాదంలో పూర్తిగా ఇరుక్కుపోయిన గులాబీ పార్టీ, ఆ ఉచ్చు నుంచి బయటపడేందుకు సరికొత్త సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించాలని చూస్తున్నదన్న వాదన రాజకీయ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్ ఫామ్ హౌజ్ భూములు, వాటి కేటాయింపులపై పెద్దఎత్తున చర్చ జరుగుతుండటంతో, ప్రజల దృష్టిని మళ్లించేందుకు బీఆర్ఎస్ నాయకులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారన్న చర్చ జరుగుతోంది. అయితే, ప్రధానంగా కేసీఆర్ , కేటీఆర్ భూముల చుట్టూ వివాదం నడుస్తున్నప్పటికీ, బీఆర్ఎస్ మాత్రం పూర్తిగా చంద్రబాబు జపం వైపు మళ్లడం గమనార్హం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నీళ్లు వదిలేస్తున్నారని, గురుదక్షిణ కింద తెలంగాణ హక్కులను తాకట్టు పెడుతున్నారని కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి వంటి సీనియర్ నేతలందరూ ఒకే గళంతో తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇటీవల భూముల అక్రమాలపై రేవంత్ రెడ్డి స్వయంగా ఈ ముగ్గురు నేతల పేర్లను ప్రస్తావిస్తూ తీవ్రమైన ఆరోపణలు చేసిన నేపథ్యంలోనే ఈ పరిణామం చోటుచేసుకుంది. రేవంత్ సంధించిన ప్రశ్నలకు నేరుగా, వాస్తవాలతో కూడిన సమాధానం చెప్పలేకనే బీఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగానే ఏపీ అంశాన్ని తెరపైకి తెచ్చి చంద్రబాబును టార్గెట్ చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి, గత కొంతకాలంగా బీఆర్ఎస్ అనుసరిస్తున్న రాజకీయ శైలి ఇదే రీతిలో సాగుతోంది. తమపై అవినీతి లేదా భూ ఆక్రమణల ఆరోపణలు వచ్చిన ప్రతిసారీ, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని బీఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. కానీ తాజా పరిణామాలను పరిశీలిస్తే, రేవంత్ రెడ్డిపై డైవర్షన్ పాలిటిక్స్ అంటూ ఆరోపణలు చేస్తున్న గులాబీ పార్టీ నేతలే స్వయంగా ఆ వ్యూహాన్ని అమలు చేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. పార్టీ అధినేత కుటుంబాన్ని, కీలక నేతలను చుట్టుముట్టిన భూముల వివాదాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ఈ సెంటిమెంట్ రాజకీయాలు తెరపైకి తెచ్చారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

## ఆదిలాబాద్ రిమ్స్‌లో ఘోర విషాదం..

**అగ్నిప్రమాదంలో ఇద్దరు పసికందుల మృతి**

**ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం**

**ఎస్ఎన్‌సీయూ వార్డులో మంటలు చెలరేగి ఇద్దరు శిశువుల మృతి**

**28 మంది చిన్నారులను సురక్షితంగా కాపాడిన సిబ్బంది**

**షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా**



ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి, విచారణకు ఆదేశం

తెలంగాణలోని ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో సోమవారం అర్ధరాత్రి ఘోర విషాదం చోటుచేసుకుంది. ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ)లో అగ్నిప్రమాదం జరగడంతో ఇద్దరు నవజాత శిశువులు మరణించారు. అప్రమత్తమైన సిబ్బంది వార్డులోని మరో 28 మంది చిన్నారులను సురక్షితంగా బయటకు తరలించడంతో పెను ప్రమాదం తప్పింది. సోమవారం రాత్రి సుమారు 11:50 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఎయిర్ కండిషనర్ (ఏసీ)లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు. కొద్దిసేపట్లోనే వార్డు మొత్తం దట్టమైన పొగ, అగ్నికీలలతో నిండిపోయింది. అయితే, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, దర్యాప్తు తర్వాతే స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ దురదృష్టకర ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై లోతుగా విచారణ జరుపుతున్నారు. ముఖ్యంగా ఎస్ఎన్‌సీయూలోని ఎలక్ట్రికల్ వ్యవస్థ, ఏసీ పరికరాలు, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు సరిగ్గా ఉన్నాయా? లేదా? అనే కోణంలో దర్యాప్తు సాగనుంది. ఈ మరణాలకు సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా కారణమా? అనే అంశాన్ని కూడా తేల్చనున్నారు.



# ‘కదిరి కాళిదాస్’.. ‘కాకా’ నుంచి మెగాస్టార్ క్రేజీ అప్‌డేట్!

మెగాస్టార్ చిరంజీవి  మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘కాకా’  ‘వాల్తేరు వీరయ్య’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ చిత్రంలో తన పాత్రకు సంబంధించి లీక్స్ ఇచ్చాడు చిరంజీవి. ఇటీవల జరిగిన ఓ సినిమా వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెగాస్టార్ చిరంజీవి, స్టేజ్ పై సరదాగా మాట్లాడుతూ తన పాత్రకు సంబంధించి కొన్ని ఆసక్తికర హింట్స్ ఇచ్చారు. ఈ చిత్రంలో ఆయన ‘కదిరి కాళిదాస్’ అలియాస్ ‘సత్యం’ అనే విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. పైకి సాధారణ ప్రజలకోసం ఓ ఆక్వా ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా పనిచేసే సాధారణ వ్యక్తిలా సత్యం కనిపిస్తారని, కానీ తెరవెనుక అండర్‌వాల్డ్‌ను శాసించే శక్తిగా ‘కదిరి కాళిదాస్’ రూపంలో ఆయన అసలు నిజస్వరూపం బట్టబయలవుతుందని సమాచారం.వీశీజఱవం ఈ చిత్రంలో తండ్రీకూతుళ్ల మధ్య వచ్చే బలమైన భావోద్వేగాలు కథకు ప్రధాన ఆత్మగా నిలవనున్నాయి. మలయాళీ నటి అనస్వర రాజన్ చిరంజీవి కూతురు ‘అమ్ములు’ పాత్రలో నటిస్తుండగా, ఆమె మెడిసిన్ చదివే విద్యార్థినిగా కనిపించనుంది. వీరిద్దరి మధ్య నడిచే ఎమోషనల్ బాండింగ్ ప్రేక్షకులను కంటతడి పెట్టించడంతో పాటు సినిమాకే హైలైట్‌గా మారుతుందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అన్ని హంగులు పూర్తి చేసుకుని ఈ పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ పక్కా ప్రణాళికతో సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ కూడా రానుండటంతో మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# అడవి నేపథ్యంలో వైల్డ్ యాక్షన్‌తో సత్యదేవ్.. ‘సమవర్తి’ టీజర్ రిలీజ్

వర్సటైల్ ట్యాలెంటెడ్ హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న లేటెస్ట్ ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ ‘సమవర్తి’. అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక టీజర్‌ను లాంచ్ చేశారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ టీజర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో మరియు ప్రేక్షకులలో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రకృతికి, మానవులకు మధ్య నడిచే సంఘర్షణ, అడవుల అక్రమ నరికివేత, గిరిజనుల జీవన విధానం వంటి సరికొత్త పాయింట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టీజర్ ఆరంభంలో వచ్చే వైవిధ్యమైన వాయిస్ ఓవర్ కథపై ఆసక్తిని కలిగిస్తుంది. ఇక ఈ చిత్రంలో ‘మహాదేవ్’ అనే వైల్డ్ అండ్ రగ్డ్ పాత్రలో సత్యదేవ్ కనిపించనున్నారు. ఆయన గెటప్, తెలంగాణ యాసలో చెప్పే పవర్‌ఫుల్ డైలాగులు, ముఖ్యంగా టీజర్ ముగింపులో వచ్చే “ఈసారి మిస్ అవ్వదు” అనే డైలాగ్ సినిమాపై హైప్‌ను తారాస్థాయికి చేర్చాయి.తెలంగాణ వార్తలు అడవులు, ప్రత్యేకమైన లొకేషన్లలో అత్యంత సహజసిద్ధంగా తెరకెక్కించిన విజువల్స్ ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. చివరిలో చూపించిన పులి ఎంట్రీ సీన్ మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఇందులో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గానవి లక్ష్మణ్, రవీంద్ర విజయ్, మోహన్ భగత్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. సింజిత్ యర్రమిల్లి సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత ప్రొడక్షన్స్ సంస్థలు అత్యున్నత నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.

# ‘ఆయుధం ఏ యుద్ధానికి భయపడదు’.. రష్మిక యాక్షన్ టీజర్



టాలీవుడ్ హీరోయిన్ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో వస్తోన్న లేడీ ఓరియంటెడ్ మూవీ మైసా. ఈ  చిత్రాన్ని పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి రవీంద్ర పూలే దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్‌లో రష్మిక లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిత్రాన్ని అన్ ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్.  ‘అలసిపోయాను.. ఆగిపోయాను.. ఓడిపోయాను’ అనే రష్మిక డైలాగ్‌తో ఈ టీజర్ ప్రారంభమైంది. ఈ టీజర్ చూస్తుంటే తనకు జరిగిన అన్యాయంపై పోరాటం చేసే మహిళ పాత్రలో రష్మిక కనిపించనున్నట్లు తెలుస్తోంది. ‘యుద్ధానికి ఆయుధమంటే భయం కానీ.. ఆయుధం ఏ యుద్ధానికి భయపడదు’  అనే డైలాగ్ మైసాపై మరింత ఆసక్తి పెంచుతోంది. రష్మిక ఫైట్ సీన్స్ చూస్తుంటే ఫుల్ యాక్షన్ మోడ్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ మూవీని నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బేజోయ్ సంగీతమందిస్తున్నారు.




# ఎమోషన్... థ్రిల్

దినేష్ తేజ్, దశ్విక .కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం. ‘తత్వం’. అర్జున్ కోల దర్శకత్వంలో వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటి నిర్మించిన ఈ చిత్రం అక్టోబరు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా అర్జున్ కోల మాట్లాడుతూ -- “మన చుట్టూ జరుగుతున్న సంఘటనల ఆధారంగా ఈ కథను తయారు చేసుకున్నాను.  వంశీగారి ‘అన్వేషణ’ సినిమా తరహాలో ప్రేక్షకులను ఆకట్టుకునే సినిమా ఇది. ఈ చిత్రంలోని ఓ ట్విస్ట్ ప్రేక్షకులకు షాకింగ్‌గా ఉంటుంది” అని చెప్పారు. “మంచి ఎమోషనల్ థ్రిల్లర్ సినిమా ఇది” అన్నారు నిర్మాతలు. ఈ సినిమాకు సంగీతం: చేతన్ భరద్వాజ్.

## బిజినెస్

# ఈపీఎఫ్ వేతన పరిమితి పెరిగింది.. మరి బీమా మాటేంటి..?

## చంద్రశేఖరన్ నియామకం చెల్లుబాటు కాదు: టాటా ట్రస్ట్స్




దిల్లీ: టాటా గ్రూపులో ముసలం రోజురోజుకూ తీవ్రమవుతోంది. టాటా సన్స్ (ఘ్ఘు ంశీఅం) బోర్డు సమావేశంలో ఎన్. చంద్రశేఖరన్‌ను మరో ఐదేళ్ల కాలానికి ఛైర్మన్‌గా పునర్నియమిస్తూ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని, అది చెల్లుబాటు కాదని టాటా ట్రస్ట్స్ వాదిస్తోంది. ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం ట్రస్ట్-నామినేటెడ్ డైరెక్టర్ల మెజారిటీ సమ్మతి అవసరం అని పేర్కొంది.

సెప్టెంబర్ 17న జరిగిన టాటా సన్స్ బోర్డు సమావేశంలో బోర్డు డైరెక్టర్లు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ పునర్నియామకాన్ని ఆమోదించారు. అయితే, బోర్డులో అతిపెద్ద వాటాదారు అయిన టాటా ట్రస్ట్స్ ఈ పునర్నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. టాటా సన్స్‌లో సుమారు మూడింట రెండు వంతుల వాటా కలిగిన టాటా ట్రస్టులకు ఛైర్మన్‌గా ఉన్న నోయల్ టాటా.. చంద్రశేఖరన్ పదవీకాలం పొడిగింపునకు వ్యతిరేకంగా ఓటు వేశారు. బోర్డులోని టాటా ట్రస్టుల నామినీ అయిన వేణు శ్రీనివాసన్ మాత్రం చంద్రశేఖరన్ పదవీకాలం పొడిగింపునకు మద్దతు తెలిపారు.

బోర్డు సమావేశంలో ఎలాంటి ప్రతిష్టంభన లేదని టాటా ట్రస్ట్స్ పేర్కొంది. ట్రస్ట్స్ నామినేట్ చేసిన ఇద్దరు డైరెక్టర్లలో ఒకరు వ్యతిరేకంగా ఓటు వేశారు కాబట్టి తీర్మానం చట్టబద్ధంగా ఆమోదం పొందలేదని ఓ ప్రకటనలో పేర్కొంది. "టాటా సన్స్ బోర్డులో ఇద్దరు టాటా ట్రస్ట్స్ నామినీలు ఉన్నారు. ఇద్దరిలో మెజారిటీ అంటే ఇద్దరు. ఒకరు కాదు. సెప్టెంబర్ 17న ఒక డైరెక్టర్ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. అందువల్ల ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం టాటా ట్రస్టుల నామినీ డైరెక్టర్ల అనుకూల మద్దతు లభించలేదు. కాబట్టి తీర్మానం పూర్తిగా ఆమోదం పొందలేదు" అని టాటా ట్రస్ట్స్ పేర్కొంది. టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కు 66 శాతం వాటా ఉంది.

బోర్డు గణనతో సంబంధం లేదని, ఆర్టికల్స్ ట్రస్ట్-నామినేటెడ్ డైరెక్టర్లకు ప్రత్యేక అధికారాలు ఉంటాయని టాటా ట్రస్ట్స్ చెబుతోంది. "ఓటు ఫలితం 4:1గా ఉన్నా లేదా ఇంకో సంఖ్య ఉన్నా సంబంధం లేదు. ఒక నిబంధనకు లోబడి తీర్మానం జరిగిందా? లేదా అనేది ముఖ్యం. తాజా ఉదంతంలో అలా జరగలేదు" అని ట్రస్ట్స్ పేర్కొంది. కాస్టింగ్ ఓటు వాదననూ టాటా ట్రస్ట్స్ తిరస్కరించింది. మొత్తం బోర్డు స్థాయిలో ఓట్లు సమానంగా వచ్చినప్పుడు మాత్రమే ఛైర్మన్ స్థానంలో నోయల్ టాటా కాస్టింగ్ ఓటు వాడుకలోకి వస్తుందని స్పష్టం చేసింది. మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ తొలగింపునకు సంబంధించిన వ్యాజ్యం సందర్భంగా టాటా సన్స్ ఇవే నిబంధనలను సమర్థించుకున్న విషయాన్ని ప్రస్తావించిందని టాటా ట్రస్ట్స్ గుర్తుచేసింది.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) వేతన గరిష్ఠ పరిమితి నెలకు రూ.15,000 (బేసిక్ పే, డియర్‌నెస్ అలవెన్స్-డీఏ కలిపి) నుంచి రూ.25,000కు పెరిగిన విషయం తెలిసిందే. అయితే ఇందుకు తగ్గట్టుగా ఈపీఎఫ్ సబ్‌స్క్రైబర్లకు ఎంప్లాయీస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ (ఈడీఎల్ఐ) స్కీం కింద అందే జీవిత బీమా ప్రయోజనాన్ని మాత్రం కేంద్రం పెంచలేదు. దీంతో ఉద్యోగ భవిష్య నిధి ఖాతాదారులు రూ.3.5 లక్షలదాకా బీమా కవరేజీని నష్టపోవాల్సి వస్తున్నది.




**ఈడీఎల్ఐ అంటే?**

ఈపీఎఫ్‌లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరికీ అందే ఉచిత జీవిత బీమా సౌకర్యమే ఈడీఎల్ఐ. సర్వీస్‌లో ఉండగా మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు/నామినీలకు ఈ బీమా సొమ్ము అందుతుంది. ఈ బీమాకు ఉద్యోగి పనిచేస్తున్న సంస్థనే నెలనెలా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తుంది. మొన్నటిదాకా ఇది గరిష్ఠంగా రూ.75 (నెలవారీ బేసిక్ పే, డీఏలో 0.5 శాతం)గా ఉన్నది. ఇప్పుడు రూ.125కు పెరిగింది. ఇటీవల ఈపీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితి రూ.15,000 నుంచి రూ.25,000కు పెరుగడమే కారణం. అయినప్పటికీ మోదీ సర్కార్ మాత్రం ఈడీఎల్ఐ కవరేజీ పెంపు ఊసే ఎత్తడం లేదు.

ఇదీ సంగతి..

ప్రస్తుతం ఈడీఎల్ఐ ప్లాన్ కింద ఉద్యోగికి కనీస ఇన్సూరెన్స్ కవరేజీ రూ.2.5 లక్షలుగా, గరిష్ఠ బీమా రూ.7 లక్షలుగా ఉన్నది. ఉద్యోగి జీతం, ఈపీఎఫ్ బ్యాలెన్స్‌లపై ఇది ఆధారపడి ఉంటుంది. నిజానికి 2014కు ముందు ఈపీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితి నెలకు రూ.6,500గానే ఉండేది. అప్పుడు ఈడీఎల్ఐ స్కీం ద్వారా బీమా ప్రయోజనం కూడా రూ.1.55 లక్షలే. 2014 సెప్టెంబర్‌లో వేతన గరిష్ఠ పరిమితి రూ.15,000కు పెరిగింది. అప్పుడే బీమాను కూడా రూ.6 లక్షలకు ప్రభుత్వం ప్రత్యేకంగా పెంచింది.

ఇక 2021 ఏప్రిల్‌లో బీమాను మాత్రమే సెపరేట్ నోటిఫికేషన్ ద్వారా రూ.7 లక్షలకు పెంచారు. అయితే ఇప్పటికీ అది అలాగే ఉన్నది. దీంతో ఇప్పుడు వేతన గరిష్ఠ పరిమితి రూ.10,000 పెరిగినందున, ఆ మేరకు బీమా ప్రయోజనాన్నీ పెంచాలన్న డిమాండ్లు వస్తున్నాయి. ఒకవేళ పెంచితే గరిష్ఠ బీమా రూ.10.50 లక్షలకు చేరే వీలున్నది. లేకపోతే రూ.7 లక్షలకే పరిమితమై.. ఉద్యోగుల కుటుంబాలు రూ.3.50 లక్షలు కోల్పోవాల్సి వస్తుంది.

పొదుపునకు మద్దతివ్వాలి

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ఉద్యోగుల సంక్షేమం గురించేనని, ఇందులో ప్రయోజనాలు శ్రామికుల పొదుపునకు దోహదం చేస్తాయని పలువురు ఆర్థిక నిపుణులు గుర్తుచేస్తున్నారు. ఆర్థిక మందగమనం, ద్రవ్యోల్బణం దృష్ట్యా ఈడీఎల్ఐ బీమా కవరేజీని కూడా పెంచాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలకు వారు సూచిస్తున్నారు. ఉద్యోగి మరణం తర్వాత వారి కుటుంబ సభ్యులకు అందే ఈ పరిహారం విషయంలో మోదీ సర్కార్ లెక్కలు వేయడం సరికాదని, వెంటనే ఈపీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితికి తగ్గట్టుగా ఈడీఎల్ఐ బీమా ప్రయోజనాన్నీ పెంచేలా ఓ నోటిఫికేషన్ విడుదల చేయాలని అంటున్నారు.

ఈడీఎల్ఐ బీమా లెక్కింపు ఇలా..

**రూ.15,000 (బేసిక్ పే, డీఏ)35=రూ.5.25 లక్షలు**

రూ.5.25 లక్షలుంరూ.1.75 లక్షలు (ఉద్యోగి పీఎఫ్ బ్యాలెన్స్ సగటు (గరిష్ఠంగా 3.5 లక్షలు)లో 50 శాతం లేదా గరిష్ఠంగా రూ.1.75 లక్షలు)=రూ.7 లక్షలు

నోట్: బీమా ప్రయోజనం అందే సమయంలో ఉద్యోగి పీఎఫ్ బ్యాలెన్స్ సగటు తక్కువగా ఉంటే అందులో 50 శాతాన్నే పరిగణనలోకి తీసుకుని చెల్లింపులుంటాయి. ఇల్లు, చదువు, ఆరోగ్య సమస్యలు తదితర అవసరాల నిమిత్తం చాలామంది తమ పీఎఫ్ సొమ్ము నుంచి పాక్షిక ఉపసంహరణలు చేసుకుంటున్నది చూస్తూనే ఉన్నాం. అలాగే బేసిక్ పే, డీఏ (డీఏ లేకపోతే బేసిక్ పే ఆధారంగానే) ఉద్యోగులందరికీ ఒకేలా ఉండవు. కనుక బీమా ప్రయోజనం కనిష్ఠంగా రూ.2.5 లక్షలు, గరిష్ఠంగా రూ.7 లక్షల మధ్య ఎంతైనా రావచ్చు.

పెరిగిన వేతన పరిమితి ప్రకారం ఈడీఎల్ఐ ప్రయోజనాన్ని పెంచితే..

రూ.25,000(బేసిక్ పే, డీఏ)35=రూ.8.75 లక్షలు

రూ.8.75 లక్షలుంరూ.1.75 లక్షలు=రూ.10.5 లక్షలు

## ఈ వారం ఐపీఓలు: 6 పబ్లిక్ ఇష్యూలు.. రూ.3,825 కోట్లు

ఇంటర్నెట్ డెస్క్: ఈ వారం కూడా దలాల్ స్ట్రీట్‌లో పబ్లిక్ ఇష్యూ సందడి కొనసాగనుంది (బజూఎశీఎఱఅస్త్ర ఞూశం). ఆరు కంపెనీలు దాదాపు రూ.3,825 కోట్లు నిధుల సమీకరణ లక్ష్యంతో సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 మధ్య ఐపీఓకు వస్తున్నాయి. ఎలివేట్ క్యాంపసెస్, వర్మోరా గ్రానిటో వంటి కంపెనీలు ఇందులో ఉన్నాయి. ఐపీఓ నిధులను మూలధన వ్యయం, వ్యాపార విస్తరణ, రుణాల చెల్లింపులు వంటి అవసరాల కోసం ఆయా కంపెనీలు వినియోగించనున్నాయి. గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ తేదీ ప్రకటించిన అమెజాన్

**ఆరు ఐపీఓలు ఇవే..**

హిల్‌హౌస్ ఇన్వెస్ట్‌మెంట్ మద్దతు ఉన్న ఎలివేట్ క్యాంపసెస్ ఈ వారంలో వచ్చే అతిపెద్ద ఐపీఓ. రూ.2,100 కోట్ల నిధులను సమీకరించనుంది. సెప్టెంబర్ 23న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 25న ముగియనుంది. ధరల శ్రేణి రూ.343 -362గా కంపెనీ నిర్ణయించింది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనున్నారు.

టైల్స్, బాత్‌వేర్ తయారీ కంపెనీ వర్మోరా గ్రానిటో రూ.708 కోట్ల నిధులను ఐపీఓ ద్వారా సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.140-148గా కంపెనీ నిర్ణయించింది. సెప్టెంబర్ 22న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 24న ముగియనుంది. ఇంటిగ్రేటెడ్ స్టీల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ఏ-వన్ స్టీల్స్ ఇండియా లిమిటెడ్ రూ.405 కోట్ల నిధులను సమీకరించేందుకు ఐపీఓకు వస్తోంది. ధరల శ్రేణి రూ.385-405గా నిర్ణయించింది. సెప్టెంబర్ 24న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 28న ముగియనుంది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు చెందిన ఆర్మీ ఇన్ఫోటెక్ రూ.300 కోట్ల నిధుల సమీకరణతో ఐపీఓకు వస్తోంది. సెప్టెంబర్ 23-25 మధ్య సబ్‌స్క్రిప్షన్ ఉంది. ఒక్కో షేరు ధర రూ.350-375గా కంపెనీ నిర్ణయించింది. కంపెనీ తాజా షేర్లను మాత్రమే విక్రయించనుంది. ఈపీసీ సొల్యూషన్ ప్రొవైడర్ కంపెనీ స్వస్తిక ఇన్‌ఫ్రా రూ.161 కోట్లు నిధుల సమీకరణతో ఐపీఓకు వస్తుంది. ధరల శ్రేణి రూ. 175-185గా కంపెనీ నిర్ణయించింది. సెప్టెంబర్ 23-25 మధ్య సబ్‌స్క్రిప్షన్ ఉంది. అడ్రాయిట్ ఇండస్ట్రీస్ (ఇండియా) రూ.151 కోట్ల నిధుల సమీకరణతో సెప్టెంబర్ 23న ఐపీఓకు వస్తుంది. ధరల శ్రేణి రూ.126- 134గా కంపెనీ నిర్ణయించింది.

సెప్టెంబర్ 23న హీరో మోటార్స్, ఎస్ఎస్ రిటైల్స్, జిందాల్ సుప్రీం కంపెనీల షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్టింగ్ కానున్నాయి. సెప్టెంబరు 24 ఎన్ఎస్ఈ కంపెనీ షేర్లు బీఎస్ఈలో లిస్టింగ్‌కు రానున్నాయి.

# టీమిండియా క్రికెటర్ సంచలన నిర్ణయం.. 18 ఏళ్ల తర్వాత వేరే జట్టుకు?

రంజీ ట్రోఫీ 2026-27 సీజన్ ప్రారంభానికి ముందు భారత సీనియర్ ఫాస్ట్ బౌలర్ ఉమేష్ యాదవ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తన సొంత జట్టు అయిన విదర్భతో 18 ఏళ్ల అనుబంధానికి వీడ్కోలు పలికాడు. రాబోయే దేశవాళీ సీజన్‌లో కొత్త జట్టు తరపున బరిలోకి దిగేందుకు విదర్భ క్రికెట్ అసోసియేషన్ నుంచి 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' తీసుకున్నాడు. ఈ విషయాన్ని ఉమేష్ స్వయంగా ధ్రువీకరించాడు. "ఈ సీజన్ నుంచి మరొక రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకున్నాను. దీనికి సంబంధించి విదర్భ క్రికెట్ అసోసియేషన్ నుంచి ఎన్‌ఓసీ కూడా లభించింది" అని ఉమేశ్ పేర్కొన్నాడు. అయితే తానూ ఏ జట్టు తరపున ఆడబోతున్నాడనే విషయాన్ని ఉమేష్ ఇంకా వెల్లడించలేదు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం ప్రకారం.. ఉమేష్ ఇప్పటికే కొన్ని రాష్ట్రాల క్రికెట్ బోర్డులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.




**18 ఏళ్ల ప్రయాణానికి ముగింపు**

2008-09 సీజన్‌లో విదర్భ తరపున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ఉమేష్.. రెడ్ బాల్ క్రికెట్‌తో పాటు వైట్ బాల్ ఫార్మాట్‌లోనూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయితే భవిష్యత్తులో జట్టులో తన పాత్ర ఏమిటనే దానిపై విదర్భ సెలెక్టర్లు స్పష్టత ఇవ్వకపోవడమే అతడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అతడు చివరగా విదర్భ తరపున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025-26లో ఆడాడు. ఈ టోర్నీల్లో 4 మ్యాచ్‌లు ఆడి 4 వికెట్లు పడగొట్టాడు. రంజీ ట్రోఫీలో మాత్రం ఆఖరిసారిగా అక్టోబర్ 2024లో నాగ్‌పూర్‌లో ఆంధ్రతో జరిగిన మ్యాచ్‌లోనే ఆడాడు. ఆ తర్వాత అతడు రెడ్‌బాల్ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు.

## షెఫాలీ శతక మోత ఫైనల్లో టీమిండియా

**నిషిన్ :** డిఫెండింగ్ చాంపియన్ భారత మహిళా క్రికెట్ జట్టు ఆసియాడ్‌లో మరోసారి పసిడి పోరుకు సిద్ధమైంది. ఆదివారం ఏకపక్షంగా సాగిన రెండో సెమీ ఫైనల్స్‌లో షెఫాలీ వర్మ (49 బంతుల్లో 3 ఫోర్లు, 9 సిక్స్‌లతో 100 నాటౌట్) అజేయ శతక గర్జన చేయగా టీమిండియా 114 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. షెఫాలీకి తోడు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (40), స్మృతి మంధాన (37) ధనాధన్ ఆటతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లకు 4 వికెట్ల నష్టపోయి 195 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్యఛేదనలో బంగ్లా 15.4 ఓవర్లకు 81 రన్స్‌కే కుప్పకూలింది. ఓపెనర్ దిలారా అక్తర్ (27) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో దీప్తి శర్మ (3/7), శ్రీచరణి (2/7) స్పిన్ మాయకు తోడు నందని శర్మ (3/25) తన పేస్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను క్రీజులో నిలువనీయలేదు. మరో సెమీస్‌లో శ్రీలంక.. పాకిస్థాన్‌ను ఓడించి ఫైనల్ చేరింది. మంగళ వారం ఇదే వేదికలో భారత్, శ్రీలంక ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. 1 టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా మంధాన (4,788) సుజీ బేట్స్ (4,758) ను అధిగమించి ఈ ఫార్మాట్‌లో టాప్ రన్ స్కోరర్‌గా నిలిచింది.




## స్పోర్ట్స్

## ఆస్ట్రేలియాను వణికించిన జింబాబ్వే.. ఒక్క వికెట్ తేడాతో




హరారే వేదికగా జింబాబ్వే-ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడో వన్డే అభిమానులను ఆఖరి వరకు మునివేళ్లపై నిలబెట్టింది. చివరి వరకు నువ్వా-నేనా అన్నట్లు సాగిన ఈ ఉత్కంఠ పోరులో ఒక్క వికెట్ తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించింది. 272 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కంగారూలకు జింబాబ్వే బౌలర్లు చుక్కలు చూపించారు. జోష్ ఇంగ్లిస్ (103) సెంచరీతో కదం తొక్కినప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో ఆసీస్ కష్టాల్లో పడింది. ఒకానొక దశలో 232 పరుగులకే 8 వికెట్లు కోల్పోవడంతో ఆసీస్‌కు ఓటమి తప్పదని అంతా భావించారు. ఈ సమయంలో 9వ స్థానంలో క్రీజులోకి వచ్చిన పేసర్ నాథన్ ఎల్లిస్ (36 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. చివరి ఓవర్‌లో ఆసీస్ విజయానికి 9 పరుగులు అవసరం కాగా.. ఎల్లిస్ తొలి బంతికే సిక్స్ బాది విజయాన్ని ఖాయం చేశాడు. కాగా 49వ ఓవర్‌లో ఎల్లిస్ ఇచ్చిన క్యాచ్‌ను మధెవెరే జారవిడవడమే జింబాబ్వే ఓటమికి కారణమైంది. జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఎవాన్స్ 4 వికెట్లతో రాణించాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది. కెప్టెన్ సికందర్ రాజా (81 నాటౌట్), క్రైగ్ ఎర్విన్ (59), ఇన్నోసెంట్ కైయా (55) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్ 3, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI** :TEL TEL / 2023/ 84132